

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 200 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 12 నవంబర్ 2024 | వెల : 4/-



## ఢిల్లీలో డెంగీ ఉధృతి

- భారీగా నమోదవుతున్న కేసులు
- అక్టోబర్ నెలలో మొత్తం 2,431 మందికి డెంగీ
- ఈ నెల తొలి 10 రోజుల్లోనే ఆ సంఖ్య 472కు చేరింది.
- ఈ ఏడాది ఇప్పటివరకు మొత్తం 4,533 డెంగీ కేసులు నమోదు
- సుల విస్తృతి నేపథ్యంలో అప్రమత్తమైన ఢిల్లీ సర్కారు

## ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త

- మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్‌లపై 10 శాతం రాయితీ
- ఇతర రాష్ట్రాలకు వెళ్లే అన్ని టీజీఎస్ ఆర్టీసీ ఏసీ బస్సుల్లో ఈ డిస్కౌంట్
- మెట్రో ఎక్స్‌ప్రెస్‌తో పాటు మెట్రో డీలక్స్, గ్రీన్ మెట్రో, ఎయిర్‌పోర్ట్ పుష్పక్ బస్ పాస్ కలిగిన ప్రయాణికులు ఈ రాయితీని పొందే అవకాశం



హైదరాబాద్

ఆర్టీసీ ప్రయాణికులకు టీజీఎస్ ఆర్టీసీ శుభవార్త చెప్పింది. మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ కలిగిన ప్రయాణికులు తమ వద్ద ఉన్న బస్‌పాస్‌లతో లహరి, రాజధాని, గరుడ ప్లస్, ఈ-గరుడ తదితర ఏసీ సర్వీసుల్లో ప్రయాణిస్తే టికెట్‌పై 10 శాతం రాయితీని పొందొచ్చని ఆర్టీసీ తెలిపింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అన్ని టీజీఎస్ ఆర్టీసీ ఏసీ బస్సుల్లో ఈ డిస్కౌంట్ వర్తిం చనుందని పేర్కొంది. మెట్రో ఎక్స్‌ప్రెస్‌తో పాటు మెట్రో డీలక్స్, గ్రీన్ మెట్రో, ఎయిర్‌పోర్ట్ పుష్పక్ బస్ - మిగతా3లో

## దేశంలో ఉన్నవి రెండే పరివార్లు



- ఒకటి మోదీ పరివార్.. రెండోది గాంధీ పరివార్
- ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు మోదీ పరివార్ పనిచేస్తోంది
- దేశ సమైక్యతకు గాంధీ పరివార్ కృషి చేస్తోంది
- దేశ ప్రజలకు మెరుగైన విద్య అందించేందుకు ఆనాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చారు
- ముస్లింలను మేము ఓటర్లుగా చూడటంలేదు
- సోదరులుగా, కుటుంబ సభ్యులుగా భావిస్తున్నాం
- హిందూ ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారు

హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో మైనారిటీలు కీలక పాత్ర పోషించారని, హిందూ ముస్లింలు తెలం గాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మీరంతా అండగా ఉంటే విద్య, వైద్యం, ఉపాధి విషయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుం దామని అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలు జరిగాయి... ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉన్నవి రెండే పరివార్లు అని, ఒకటి మోదీ పరివార్ రెండోది గాంధీ పరివార్ అని అన్నారు. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు మోదీ పరివార్ పనిచేస్తోందని, దేశ సమైక్యతకు గాంధీ పరివార్ కృషి చేస్తోందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ ప్రజలకు మెరుగైన విద్య - మిగతా3లో

## బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్

- మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీకి లబ్ధి చేసేందుకు ప్రయత్నిస్తోంది
- పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన సంక్షేమాన్ని కక్షపూరితంగా విస్మరిస్తున్నారు
- రాష్ట్రాన్ని రెండుసార్లు పరిపాలించిన బీఆర్ఎస్ ఎన్నో తప్పుడు పాల్పడింది



హైదరాబాద్

తొమ్మిదేళ్ల పాలనలో తెలంగా ణాను అప్పుల పాలుచేసిన బీఆర్ఎస్ పార్టీ.. మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీకి లబ్ధి చేసేందుకు ప్రయత్నిస్తోందని పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన సంక్షేమాన్ని కక్షపూరితంగా విస్మరిస్తున్నారన్న సీతక్క.. మహారాష్ట్రలో బీజేపీకి.. బీఆర్ఎస్ బీ-టీమ్ గా పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రాన్ని రెండుసార్లు పరిపాలించిన బీఆర్ఎస్ ఎన్నో తప్పుడు పాల్పడిందని, వాటికి సంబంధించిన కేసుల నుంచి తప్పించుకునేందుకే - మిగతా3లో



## యువతతోనే వికసిత భారత్ కలల సాకారం

- వికసిత భారత్ ఆలోచనతో ప్రతి ఒక్కరూ మమేకం కావాలి
- ఎవరెవరు ఎక్కడున్నా వికసిత్ భారత్ కోసం తమ వంతు భాగస్వామ్యం అందించాలి
- "నేను, మీరు, మనమంతా వికసిత్ భారత్ కోసం ప్రజలను ప్రోత్సహించాలి
- యువత ఆలోచనలకు పదునుపెట్టడం ద్వారా మాత్రమే ఏ దేశమైన అభివృద్ధి పథంలోకి వెళ్తుంది
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ


## మీ పని అయిపోయింది



- కేసీఆర్‌పై రేవంత్ సెటైర్లు
- తెలంగాణలో అసెంబ్లీకి ఎగ్గొట్టి ఇంటికి పరిమితమయ్యే వారిని చూస్తున్నాం
- ఇదేనా ప్రజలు మీకు ఇచ్చిన భాధ్యత.. మీ పని అయిపోయింది..
- తెలంగాణ రాష్ట్రాన్ని నిరుద్యోగ యువత, ఉద్యోగాలను సాధించుకోవాలన్న లక్ష్యంతో సాధించుకున్నారు
- గత ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పించే విషయంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించి, వారి గురించి ఆలోచించిన పరిస్థితి లేదు

హైదరాబాద్

బడికి ఎగ్గొట్టే వారిని చూసే ఉంటాం మనం. కానీ తెలంగాణలో అసెంబ్లీకి ఎగ్గొట్టి ఇంటికి పరిమితమయ్యే వారిని చూస్తున్నాం. ఇదేనా ప్రజలు మీకు ఇచ్చిన భాధ్యత.. మీ పని అయిపోయింది.. తెలంగాణ సమాజం మొత్తం ఎప్పుడో మరిచిపోయిందంటూ.. మాజీ కేసీఆర్ ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి సెటైరికల్ కామెంట్స్ చేశారు. ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయం ఆవరణంలో కొత్తగా ఎంపికైన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లకు నియామక పత్రాలను అందజేసే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, పలువురు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉద్యోగాలకు నియమితులైన వారికి నియామక పత్రాలు - మిగతా3లో



## గిరిజనులందరికీ జరిగిన అవమానం

- చంపయి సోరెన్‌ను అవమానించి సీఎం పీఠం నుంచి దింపేశారు
- అవినీతిని ఆపేయమని ఆయన చెప్పిన మాటలు జేఎంఎంకు నచ్చకపోవడంతోనే ఆయనను సీఎం పదవి నుంచి దించేశారు
- హేమంత్ సోరెన్ సారథ్యంలోని జారా?ండ్ ప్రభుత్వానికి కుంభకోణాలు పరిపాటిగా మారింది
- ఆదివాసీలు, దళితులు, వెనుకబడిన తరగతుల వారికి తాము భరోసా నిలుస్తాం

## మోకరిల్లేందుకే ఢిల్లీకి కేటీఆర్



- ఆ కేసులో ఎవరిని జైల్లో పెడతామో చెప్పలేదు
- తనపై వస్తున్న కేసుల నుంచి తప్పించుకోవడానికే కేటీఆర్ ఢిల్లీ టూర్ అని విమర్శ
- కేంద్రం సాయం కోసం వెళదామంటే ఎవరూ రావడం లేదని ఆరోపణ
- కార్ రేస్ కేసులో విచారణకు గవర్నర్ అనుమతి కోరినట్లు వెల్లడి
- ఆత్మరక్షణ కోసం కేటీఆర్ ఢిల్లీకి వెళు తున్నాడన్న మంత్రి

రాజన్న సిరిసిల్ల

కార్ రేసింగ్ కేసులో తాము ఎవరినీ జైల్లో పెడతామని చెప్పలేదని, కానీ కేటీఆర్ మాత్రం కేంద్రం వద్ద మోకరిల్లేందుకు ఢిల్లీకి పరుగెత్తుతున్నాడని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తనపై వస్తున్న ఆరోపణలు నుంచి, కేసుల నుంచి తప్పించుకోవడానికి ఆయన ఢిల్లీ టూర్ అన్నారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణకు కేంద్రం సహాయం కోసం ఢిల్లీకి కలిసి వెళదామంటే రావడం లేదని, కేసుల గురించి మాత్రం వెళుతున్నారని ఆరోపించారు. ఢిల్లీకి వెళ్లి అమృత్ పథకంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదు చేస్తానని కేటీఆర్ చెబుతున్నారని... కానీ కార్ రేస్‌కు సంబంధించిన విచారణకు గవర్నర్ అనుమతిని తాము కోరడంతోనే ఆయన ఢిల్లీకి వెళుతున్నారన్నారు. తాము ప్రత్యేకంగా ఎవరినీ జైల్లో పెడతామని చెప్పలేదని తెలిపారు. కానీ తన ఆత్మరక్షణ కోసం కేంద్రం వద్ద మోకరిల్లేందుకు వెళుతున్నాడని వ్యాఖ్యానించారు. అమృత్ - మిగతా3లో




## సీజేఐగా ఖన్నా ప్రమాణం

- భారత 51వ చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం
- జస్టిస్ ఖన్నాతో ప్రమాణస్వీకారం చేయించిన ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము
- రాష్ట్రపతి భవన్‌లో కార్యక్రమం.. ప్రధాని, మాజీ సీజేఐ సహా ప్రముఖుల హాజరు
- 2025 మే 13 వరకు సీజేఐగా బాధ్యతలు నిర్వహించనున్న జస్టిస్ ఖన్నా

# గిరిజనులందరికీ జరిగిన అవమానం

**సరైకెలా:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా విరుచుకుపడ్డారు. జేఎంఎంకు ఏళ్ల తరబడి విధేయుడిగా ఉన్న చంపయి సోరెన్‌ను అవమానించి సీఎం పీఠం నుంచి దింపేశారని, ఇది ఆయనకు మాత్రమే జరిగిన అవమానం కాదని, గిరిజనులందరికీ జరిగిన అవమానమని అన్నారు. సరైకెలాలో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో అమిత్‌షా మాట్లాడుతూ, హేమంత్ సోరెన్‌కు బాసటగా ఏళ్ల తరబడి జేఎంఎంకు చంపయి సోరెన్ పనిచేశారని, అవినీతిని ఆపేయమని ఆయన చెప్పిన మాటలు జేఎంఎంకు నచ్చకపోవడంతోనే ఆయనను సీఎం పదవి నుంచి దించేశారని చెప్పారు. చొరబాటుదార్ల సమస్యను చంపయి సోరెన్ ప్రశ్నిస్తే ఆయనను గద్దె దిగిపొమ్మారని వివరించారు. కాంగ్రెస్ నేత అలంఘీర్ అలమ్ ఇంట్లో రూ.30 కోట్లకు పైగా పట్టుబడిన విషయాన్ని అమిత్‌షా ప్రస్తావిస్తూ, 27 కౌంటింగ్ మిషన్లతో పట్టుబడిన సొమ్మును లెక్కించారని, ఈ డబ్బంతా ఎక్కడదని ప్రశ్నించారు. ఇదంతా జార?ండ్ ప్రజలకు మోదీ పంపిన సొమ్మని, దానిని హేమంత్ సోరెన్ ప్రభుత్వం హస్తగతం చేసుకుందని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తే ఈ వ్యక్తులందర్నీ కటకటాల వెనక్కి పంపిస్తుందని చెప్పారు.



**స్కామ్‌లు వారికి పరిపాటి..**

హేమంత్ సోరెన్ సారథ్యంలోని జార్ఖండ్ ప్రభుత్వానికి కుంభకోణాలు పరిపాటిగా మారిందని అమిత్‌షా ఆరోపించారు. ఎంజీఎన్ఆర్జీఏలో రూ.1,000 కోట్ల కుంభకోణానికి వాళ్లు (జేఎంఎం-కాంగ్రెస్-ఆర్జేడీ) పాల్పడ్డారని, రూ.300 కోట్ల భూ కుంభకోణం, రూ.1,000 కోట్ల గనుల కుంభకోణం, వేలాది కోట్ల లిక్కర్ కుంభకోణం చోటుచేసుకున్నాయని చెప్పారు. ఇది కుంభకోణాల ప్రభుత్వమని, ఒకవైపు 'ఇండియా' కూటమి తమ కార్యకర్తలను మిలనీయర్లు చేసేందుకు పనిచేస్తుండగా, మరోవైపు మోదీ మన ఆడపడుచులను "లక్‌పతి దీదీ"లుగా తీర్చిదిద్దేందుకు శ్రమిస్తున్నారని అన్నారు. హేమంత్ సోరెన్ ప్రభుత్వంలో పరీక్షా పత్రాల లీకేజీలకు పాల్పడుతున్న వారిపై కూడా బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తగు చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

**ఆదివాసీల రిజర్వేషన్‌పై..**

ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తామంటూ కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్రలో హామీలిచ్చిందని, అదే జరిగితే ఆదివాసీలు, దళితుల రిజర్వేషన్లను తగ్గించేస్తారని, జార?ండ్ ప్రజలు దీనిని అంగీకరిస్తారా అని అమిత్‌షా ప్రశ్నించారు. అయితే ఆదివాసీలు, దళితులు, వెనుకబడిన తరగతుల వారికి తాము భరోసా నిలుస్తామని, ఎవరూ ఆందోళన పడాల్సిన పనేమీ లేదని అన్నారు. వారికి కేటాయించిన రిజర్వేషన్ల జోలికి ఎవర్నీ వెళ్లనిచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జార?ండ్‌లో చొరబాటుదారులు పెరగడంతో ఆదివాసీల జనాభా తగ్గిపోతోందని, బీజేపీ అధికారంలోకి వస్తే చొరబాట్లను పూర్తిగా అరికడతామని, చొరబాటుదారులు గిరిజన అమ్మాయిని పెళ్లి చేసుకుంటే ఆ పిల్ల ఆస్తి అతని పేరును బదిలీ కాకుండా చట్టం తెస్తామని హామీ ఇచ్చారు. కాగా, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతలుగా ఈనెల 13, 20 తేదీల్లో జరుగనుంది. నవంబర్ 23 ఫలితాలు వెలువడతాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం 30 సీట్లు, బీజేపీ 25 సీట్లు, కాంగ్రెస్ 16 సీట్లు గెలుచుకున్నాయి.

# యువతతోనే వికసిత భారత్ కలల సాకారం

**న్యూఢిల్లీ:** అభివృద్ధి భారతం కలల సాకారానికి యువతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వికసిత భారత్ ఆలోచనతో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని, ఎవరెవరు ఎక్కడున్నా వికసిత్ భారత్ కోసం తమ వంతు భాగస్వామ్యం అందించాలని పిలుపునిచ్చారు. గుజరాత్‌లోని వడ్తాల్‌లో ప్రఖ్యాత శ్రీ స్వామినారాయణ్ మందిర్ 200వ వార్షికోత్సవంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని పాల్గొని ప్రసంగించారు. "నేను, మీరు, మనమంతా వికసిత్ భారత్ కోసం ప్రజలను ప్రోత్సహించాలి. ముఖ్యంగా యువత ఆలోచనను ప్రోత్సహించి వికసత్ భారత్ కలలను సాకారం చేయాలి. అభివృద్ధి భారతం కలల సాకారంలో తొలుత దేశం స్వయం సమృద్ధి సాధించాలి. ఇందుకోసం బయట నుంచి ఎవరో సాయం రారు, మనమే దీన్ని స్వయంగా సాధించాలి. 'వోకల్ ఫర్ లోకల్' ప్రమోషన్‌తో ముందుకెళ్లాలి. కలిసికట్టుగా మనం ఉంటేనే ఇది సాధ్యం. కొందరు వ్యక్తిగత ప్రయోజనాల కోసం కులం, లింగ వివక్ష పేరుతో దేశాన్ని విడదీయాలనుకుం టున్నారు. ఇది దురదృష్టకరం. ఇలాంటి శక్తులను ఓడించాలి" అని ప్రదాని దిశానిర్దేశం చేశారు. యువత ఆలోచనలకు పదునుపెట్టడం ద్వారా మాత్రమే ఏ దేశమైన అభివృద్ధి పథంలోకి వెళ్తుందని లార్డ్ స్వామినారాయణ్ బోధించేవారని, అందుకోసం, యువతను విద్యావంతులను చేయడం, నిపుణులైన యువత అనివార్యమని చెప్పారు. తాను విదేశాలకు వెళ్లినప్పుడల్లా భారతదేశంలోని యువత తమ దేశానికి వచ్చి పనిచేయాలని అక్కడి వారు కోరుకుంటున్నారని, యువత కేవలం దేశ సమస్యలను పరిష్కరించడమే కాకుండా ప్రపంచ సమస్యలను కూడా పరిష్కరించేందుకు సన్నద్ధం కావాలని అన్నారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా చూడటం చాలా ముఖ్యమని అన్నారు. ఆ దిశగా మనమంతా పనిచేయాలని, ఇలాంటి విషయాలపై మనం అప్రమత్తంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి వైపు దూసుకెళ్తుందన్నారు. డీ-అడిక్షన్ కోసం స్వామినారాయణన్ కమ్యూనిటీ చేస్తున్న కృషిని ప్రధాని ప్రశంసించారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా సాధువులు, మహాత్ములు చేస్తున్న కృషి ఎంతో ఉందన్నారు. అయోధ్యనే ఉదాహరణగా తీసుకుంటే 500 ఏళ్ల తర్వాత మనందరి కల సాకారమైనందని, కాశీ, కేథార్ క్షేత్రాలను తీర్చిదిద్దిన తీరు మన కళ్లముందే ఉందని, సరికొత్త స్పృహ, కొత్త విప్లవం ప్రతిచోటా కనిపిస్తోందని అన్నారు. ఇదొక్కటే కాదు, వేలాది సంవత్సరాల క్రితం అపహరణకు గురైన మన దేవతా విగ్రహాలను గుర్తించడం, అవి తిరిగి తమ ఆలాయాలకు తిరిగవచ్చి కొలువుతీరడం మనం చూస్తున్నామని చెప్పారు. స్వామినారాయణ్ వందిర్ ఎన్నో దశాబ్దాలుగా ప్రజల సామాజిక, ఆధ్యత్మిక జీవనంపై అమోఘమైన ప్రభావం చూపిస్తోందని ప్రధాని కొనియాడారు.



# సీఆర్‌పీఎఫ్ క్యాంపుపై దాడి...
# 11 మంది కుకీ మిలిటెంట్ల కాల్చివేత

**ఇంఫాల్:** మణిపూర్‌లో కుకీ మిలిటెంట్లు తెగబడ్డారు. జిరిబామ్ జిల్లాలోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సోమవారంనాడు దాడికి పాల్పడ్డారు. వెంటనే అప్రమత్తమైన సీఆర్‌పీఎఫ్, అసోం రైఫిల్స్ బలగాలు ఎదురుకాల్పులకు దిగడంతో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో 11 మంది కుకీ మిలిటెంట్లు హతమయ్యారు. ఒక సీఆర్‌పీఎఫ్ జవాను గాయపడటంతో హుటాహుటిని ఆసుపత్రికి తరలించారు. మణిపూర్‌లో ఇంఫాల్ వ్యాలీకి చెందిన మెయితీలు, కొండ ప్రాంతాల్లో నివసించే కుకీల మధ్య గత ఏడాది మే నుంచి జరుగుతున్న జాతుల ఘర్షణ, హింసాకాండలో 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు.



**రైతులపై మిలిటెంట్ల కాల్పులు..**

కాగా, సోమవారం ఉదయం మణిపూర్‌లోని ఇంఫాల్ ఈస్ట్ జిల్లాలో పొలాల్లో పనిచేస్తున్న రైతుపై సమీపంలోని హిల్‌టాప్ పొజిషన్ నుంచి మిలిటెంట్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో రైతు గాయపడ్డాడు. వెంటనే అక్కడకు చేరుకున్న భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపారు. కొద్దిసేపు ఇరువైపులా కాల్పులు కొనసాగాయి. గాయపడిన రైతును సమీపంలోని పీహెచ్‌సీకి తరలించారు. ప్రస్తుతం అతను ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. కొండ ప్రాంతాల నుంచి రైతులపై మిలిటెంట్లు కాల్పులు జరపడం వరుసగా ఇది మూడోరోజు. గత శనివారంనాడు బిష్ణుపూర్ జిల్లాలో పొలం పనులు చేసుకుంటున్న ఒక మహిళపై మిలిటెంట్లు చురాచాంద్‌పూర్ జిల్లా కొండ ప్రాంతాల నుంచి కాల్పులు జరపడంపై ఆమె మరణించింది. ఆదివారంనాడు కూడా ఇంఫాల్ ఈస్ట్ జిల్లాలోని సనసబి, సబున్కోక్ ఖునౌ, తంనపోక్పిలో ఇదే తరహా దాడులు జరిగాయి.

# కాషాయం రంగు, దేవుడంటే ఖర్గే కాంగ్రెస్‌కు పడదు

**నాగపూర్:** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలకు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్‌కు కానీ, ఆ పార్టీ అధ్యక్షుడికి కానీ కాషాయం రంగు అండే పడదని అన్నారు. శతాధిక వత్సరాల ఆ పార్టీ దేవుడికి కూడా వ్యతిరేకమని చెప్పారు. మల్లికార్జున్ ఖర్గే ఆదివారంనాడు జరిగిన 'సంవిధాన్ బచావో సమ్మేళన్'లో యోగి ఆదిత్యనాథ్ పేరును నేరుగా ప్రస్తావించకుండా, సాధువులమని చెప్పుకునే చాలామంది ఇప్పుడు రాజకీయనాయకులుగా మారుతున్నారని, ముఖ్యమంత్రులు కూడా అవుతున్నారని అన్నారు. గోరఖ్‌నాథ్ మఠానికి ప్రధాన అర్చకుడిగా కూడా యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు.

**సనాతన కాషాయం..**


ఖర్గే వ్యాఖ్యలపై నాగపూర్ సౌత్ వెస్ట్‌లో రోడ్‌షో సందర్భంగా ఫడ్నవిస్ స్పందిస్తూ, కాంగ్రెస్ పార్టీకి కాషాయం అంటేనే నచ్చదని, అయితే ఇది సఫ్రాన్ సనాతన్, సఫ్రాన్ ఇండియా, సఫ్రాన్ హిందుత్వ అని, దీనిని ఎవరూ ఆపలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో చాలా దయనీయంగా ఉందని, ఆ పార్టీని ఎవరూ నమ్మరని చెప్పారు. గతంలోనూ కాంగ్రెస్ వాగ్దానాలు చేయడమే కానీ అమలులో మాత్రం విఫలమైందన్నారు. నాగపూర్ సౌత్ వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజలు తనను ఆరోసారి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని, తాను, తన కుటుంబం చేసిన పనులను వారెవరూ మరిచిపోలేదని చెప్పారు.



**ఒవైసీది రజాకార్ల వారసత్వం..**

ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీపై ఫడ్నవిస్ మాట్లాడుతూ, తల్లీచెల్లెళ్ల గౌరవాన్ని లూటీ చేసిన రజాకార్ల వారసత్వాన్ని ఒవైసీ కొనసాగిస్తున్నారని అన్నారు. ఆయన నుంచి తాము నేర్చుకునేది లేదని, ఆయనకున్న నాలెడ్జ్ అంతంతమాత్రమేనని అన్నారు. దేశంలోని 52 శాతం పెట్టుబడులు మహారాష్ట్రలో ఉన్నాయని, హైదరాబాద్‌లో కాదని గుర్తుచేశారు. ఆర్థిక వాస్తవాలను ఒవైసీ గుర్తెరగాలని హితవు పలికారు.

## 'డిజిటల్ అరెస్ట్' నుంచి వ్యాపారిని కాపాడిన పోలీసులు



**భోపాల్:** సైబర్ మోసగాళ్ల 'డిజిటల్ అరెస్ట్' నుంచి ఒక వ్యాపారిని పోలీసులు కాపాడారు. ట్రాయ్, సీబీఐ, ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులమంటూ డబ్బుల కోసం వ్యాపారిని బెదిరించిన స్కామర్ల ప్లాన్‌ను భగ్నం చేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ సంఘటన జరిగింది. అరేరా కాలనీకి చెందిన బిజినెస్ మ్యాన్ వివేక్ ఒబెరాయ్‌కు శనివారం మధ్యాహ్నం 1 గంట సమయంలో ఒక ఫోన్ కాల్ వచ్చింది. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) అధికారినని ఒక వ్యక్తి పేర్కొన్నాడు. సీబీఐ, ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులుగా పేర్కొన్న వ్యక్తులతో అతడి కాల్‌ను కనెక్ట్ చేశాడు. కాగా, వివేక్ ఒబెరాయ్ ఆధార్‌తో పలు బోగస్ బ్యాంకు ఖాతాలున్నాయని స్కామర్లు ఆరోపించారు. ఆయన పేరుతో కొనుగోలు చేసిన సిమ్ కార్డులను చట్టవిరుద్ధ కార్యకలాపాలు, మార్కెటింగ్ కోసం వినియోగించారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయనను 'డిజిటల్ అరెస్ట్' చేసినట్లు భయపెట్టారు. స్కైప్ వీడియో యాప్‌ను డౌన్‌లోడ్ చేయాలని, ఆ గదిలోనే ఉండాలని చెప్పారు. మరోవైపు 'డిజిటల్ అరెస్ట్' గురించి వివేక్ ఒబెరాయ్ వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు ఆయన ఇంటికి చేరుకున్నారు. స్కైప్ వీడియో ద్వారా సైబర్ మోసగాళ్లతో మాట్లాడారు. వారి ఐడీ వెరిఫికేషన్ కోసం డిమాండ్ చేయగా వీడియో కాల్‌ను కట్ చేశారు. కాగా, 'డిజిటల్ అరెస్ట్' సందర్భంగా ఆ వ్యాపారి బ్యాంకు వివరాలను సైబర్ నేరగాళ్లు పొందారని పోలీస్ అధికారి తెలిపారు. అయితే ఆయన వారికి మనీ ట్రాన్స్‌ఫర్ చేయలేదని చెప్పారు. ఈ సంఘటనపై సెబర్ సెల్ దర్యాప్తు చేస్తున్నదని వెల్లడించారు.

## సీజేఐగా ఖన్నా ప్రమాణం

**న్యూఢిల్లీ :** భారత సుప్రీంకోర్టు 51వ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, తాజా మాజీ సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, కేంద్రమంత్రులు అర్జున్ రామ్ మేఘ్వాల్, కిరణ్ రిజిజు, మనోహర్ లాల్ ఖట్టర్, హర్దీప్ సింగ్ పురి, రాజ్ నాథ్ సింగ్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా తదితరులు పాల్గొన్నారు.సీజేఐగా జస్టిస్ డి.వై. చంద్రచూడ్ పదవీకాలం ఆదివారంతో ముగిసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో కొత్త సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా బాధ్యతలు స్వీకరించారు. వచ్చే ఏడాది మే 13వరకు ఈయన పదవిలో కొనసాగనున్నారు. సంజీవ్ ఖన్నా ఎన్నికల బాండ్లు, అధికరణం 370 తదితర కేసుల్లో కీలక తీర్పులిచ్చారు. 2019 జనవరి నుంచి సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా కొనసాగుతున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా.. ఆరేళ్లలో 117 తీర్పులు ఇచ్చారు. 456 తీర్పుల్లో సభ్యుడిగా భాగస్వాములయ్యారు.




## ఆకట్టుకున్న భారత్ - ఇండోనేషియా గరుడ శక్తి విన్యాసాలు..!

'గరుడ శక్తి' పేరిట భారత్, ఇండోనేషియా ప్రత్యేక బలగాలు ఉమ్మడిగా ప్రదర్శిస్తున్న విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఇరు దేశాల మధ్య సైనిక సహకారం, అవగాహనే లక్ష్యంగా నవంబర్ 1న జకార్తాలో ప్రారంభమైన ఈ ప్రత్యేక దళాల విన్యాసాలు నవంబర్ 12 వరకు కొనసాగుతాయి. భారత్ నుంచి 25 మంది సిబ్బందితో కూడిన బృందం జకార్తాలోని సిజాంటుంగ్‌కు వెళ్లింది. భారత ఆర్మీ తరఫున పారాచూట్ రెజిమెంట్ (స్పెషల్ ఫోర్సెస్) నుంచి సైనికులు ప్రాతినిధ్యం వహించగా.. ఇండోనేషియా నుంచి 40 మంది సైనిక సిబ్బందితో కూడిన ప్రత్యేక దళం కొపాసస్ ప్రాతినిధ్యం వహించింది. 'గరుడ శక్తి 24'లో భాగంగా నిర్వహించిన ఈ విన్యాసాలు ఇరు దేశాలకు చెందిన ప్రత్యేక దళాల మధ్య పరస్పర అవగాహన, ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించడమే లక్ష్యంగా కొనసాగుతు న్నాయి. ప్రత్యేక ఆపరేషన్లకు ప్రణాళిక, పర్యవేక్షణ, ప్రత్యేక దళాల నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, ఆయుధాలు, పరికరాలు, ఆవిష్కరణలు, ఎత్తుగడలపై సమాచారాన్ని పంచుకో వడం వంటివి కీలకాంశాలుగా ఉన్నాయి. ఈ విన్యాసాల ద్వారా అటవీ ప్రాంతాల్లో సంయుక్త ఆపరేషన్లు చేపట్టడం, ఉగ్రవాదుల శిబిరాలపై దాడులు వంటి అంశాలపై ప్రత్యేక దళాల నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం, ఇరు సైన్యాల మధ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడంతోపాటు ఉత్తమ అభ్యాసాలను పంచుకునే అవకాశం కలుగుతుంది.



## ఢిల్లీలో డెంగీ ఉధృతి..

దేశ రాజధాని ఢిల్లీలో డెంగీ వేగంగా విస్తరిస్తోంది. అక్టోబర్‌లో భారీ సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. నవంబర్‌లో కూడా వేగంగా కేసులు పెరుగుతున్నాయి. అక్టోబర్ నెలలో మొత్తం 2,431 మంది డెంగీ బారినపడగా.. ఈ నెల తొలి 10 రోజుల్లోనే ఆ సంఖ్య 472కు చేరింది. దాంతో ఢిల్లీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కేసుల విస్తృతి నేపథ్యంలో ఢిల్లీ సర్కారు కూడా అప్రమత్తమైంది. పరిస్థితిని అదుపు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటోంది. ఢిల్లీలో ఈ ఏడాది ఇప్పటివరకు మొత్తం 4,533 డెంగీ కేసులు నమోదయ్యాయని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన వెక్టర్ బార్న్ డిసీజెస్ రిపోర్టు తెలిపింది. 2023లో కూడా ఢిల్లీలో మొత్తం 9,266 డెంగీ కేసులు నమోదయ్యాయని, 19 మంది మరణించారని వెల్లడించింది. ఈ ఏడాది సెప్టెంబర్ వరకు డెంగీ కేసుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ అక్టోబర్ నుంచి వేగంగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది నజఫ్‌గఢ్, దక్షిణ ఢిల్లీ, షాదరా (నార్త్), కరోల్ బాగ్, సెంట్రల్ ఢిల్లీల్లో డెంగీ కేసులు చాలా ఎక్కువగా నమోదయ్యాయి. డెంగీ కేసులు భారీగా ఉండగా.. మలేరియా, చికున్ గున్యా కేసులు మాత్రం తక్కువగా ఉండటం సంతోషించదగ్గ పరిణామం. ఢిల్లీలో ఈ ఏడాది ఇప్పటివరకు మొత్తం 728 మలేరియా కేసులు, 172 చికున్ గున్యా కేసులు నమోదయ్యాయి.



# దేశంలో ఉన్నవి రెండే పరివార్లు

-మొదటిపేజీ తరువాయి

అందించేందుకు ఆనాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ముస్లింలను మేము ఓటర్లుగా చూడటంలేదని, సోదరులుగా, కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మైనారిటీని కూడా ఎమ్మెల్యేగా గెలిపించుకోలేదని, అందుకే మైనారిటీ మంత్రి ఇచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. కానీ షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారులుగా చేసామని, అమీర్ అలీ ఖాన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చామని, కార్పొరేషన్ పదవులు ఇచ్చామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరువాత ఇప్పటి వరకు సీఎంవోలో మైనారిటీ అధికారిని నియమించలేదని, మన ప్రభుత్వంలో సీఎంవోలో ఒక మైనారిటీ అధికారిని నియమించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో మైనారిటీలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందన్నారు. మోదీ పరివార్‌తో ఉండాలో.. గాంధీ పరివార్‌తో ఉండాలో మీరే నిర్ణయించుకోండన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చేందుకు



మైనారిటీలు కృషి చేయాలని పిలుపిచ్చారు. దేశంలో కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, మహారాష్ట్రలో మహావికాస్ అగాడి కూటమిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. దేశంలో మోదీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిగా చూసే వరకు విశ్రమించొద్దని సీఎం రేవంత్ రెడ్డి పిలుపిచ్చారు. మన ప్రభుత్వంలో సీఎంఓలో ఒక మైనారిటీ అధికారిని నియమించామన్నారు. వైఎస్ఆర్ తర్వాత ఇప్పటి వరకు సీఎంఓలో మైనారిటీ అధికారిని నియమించిన దాఖలాలు లేవన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మైనారిటీని ఎమ్మెల్యేగా గెలిపించుకోలేదని, అందుకే మైనారిటీ మంత్రి ఇచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఈ నేపథ్యంలో షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారుగా చేశామని, అమిూర్ అలీఖాన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చామన్నారు.

**జర్నలిస్టులకు సీఎం రేవంత్ రెడ్డి షాక్..**
**ఐదేండ్ల తర్వాతనే ఇండ్ల స్థలాలు..!**

తెలంగాణ జర్నలిస్టులకు సీఎం రేవంత్ రెడ్డి షాకిచ్చారు. జర్నలిస్టులందరికీ రేపోమాపో ఇండ్ల స్థలాలు ఇస్తామని ఊదరగొట్టిన రేవంత్ రెడ్డి.. జర్నలిస్టులకు హ్యాండిచ్చారు. ఇప్పట్లో ఇండ్ల స్థలాలు ఇవ్వమని, మళ్లీ అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. మేము అధికారంలోకి రాగానే జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలను క్లియర్ చేశాం. మొదటి విడత జర్నలిస్టుల ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశాం. మీకు సోషల్ రెస్పాన్స్ బులిటీ ఉండాలి. రెండో విడత కూడా ఇస్తాం. రెండో సారి అధికారంలోకి రాగానే అవి కూడా ఇస్తాం. జర్నలిస్టులకు నా విజ్ఞప్తి. మీరు కూడా తమ ప్రభుత్వానికి సహకరించాలని జర్నలిస్టులను రేవంత్ రెడ్డి కోరారు.

# మోకరిల్లేందుకే ఢిల్లీకి కేటీఆర్

-మొదటిపేజీ తరువాయి

పథకంలో అక్రమాలు జరిగాయని భావిస్తే ఫిర్యాదు చేసుకోవచ్చని... కానీ విచారణ నుంచి తప్పించుకోవడానికి ఢిల్లీకి వెళుతున్నట్లుగా తెలుస్తోందన్నారు.

కేటీఆర్ విచారణకు సహకరించి... చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 14 నుంచి ఏడాది పాలన విజయోత్సవాలు జరుపుతామన్నారు. ప్రభుత్వ విజయాలను ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ప్రతి మంచి పనిని ప్రజలకు వివరిస్తామన్నారు. రవాణాశాఖకు మరింత గౌరవం పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో తెలంగాణ రవాణా శాఖ లోగోను విడుదల చేస్తామని వెల్లడించారు.

బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవి, కార్యనిర్వహక పదవి , ప్రతిపక్ష పదవి బీసీ లకు, ఎస్సీలకు ఇవ్వాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ మాట్లాడే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న కుల సర్వే దేశ వ్యాప్తంగా జరగాలని డిమాండ్ ఉందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు సర్వేపై అక్కడక్కడా అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ పార్టీల రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ప్రభావితం కావద్దని ప్రజలను మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. వేములవాడ రాజన్నను మంత్రి పొన్నంతో పాటు ప్రభుత్వ విప్ వేములవాడ



ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు దర్శించుకున్నారు.

**కేటీఆర్ వ్యాఖ్యలు ఇవే..**

ఆదివారం హనుమకొండలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బీసీలను వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు బేషరుతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడాది కిందట కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఓట్ల కోసం దొంగ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ఒక్క బీసీ డిక్లరేషన్ హామీ అయినా అమలు చేసిందా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కులగణన పూర్తయిన తరువాత, బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని, ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తాము కులగణనను సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని చెప్పారు. 42% రిజర్వేషన్లు అమలు చేయాలని ఇంటింటి సర్వేకు వచ్చే అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీయాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రైతులకు పంటపై బోనస్ రూ.500లు ఇస్తున్నామని రేవంత్‌రెడ్డి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క బీసీకైనా వడ్డీ లేని రూ.10లక్షల రుణం ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఐదేళ్లలో బీసీల సంక్షేమం కోసం ఏటా రూ.20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని ప్రకటించిన కాంగ్రెస్.. తొలి ఏడాది బడ్జెట్‌లో కేవలం రూ.8వేల కోట్లే ప్రకటించిందని, అవికూడా ఇప్పటివరకు విడుదల చేయలేదని విమర్శించారు. బీసీ వెల్ఫేర్‌తో పాటు ఎంబీసీలకు మరో మంత్రిత్వశాఖను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, తన క్యాబినెట్‌లో 18మంది మంత్రులను భర్తీ చేసుకునే చేతకాని సీఎం రేవంత్‌రెడ్డి అని, కొత్త మంత్రిత్వశాఖను ఏర్పాటు చేస్తా.. అంటే ఎవరు నమ్ముతారని కేటీఆర్ ప్రశ్నించారు.

# తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా 4 రాష్ట్రాల్లో స్లీపర్ సెల్స్

**హైదరాబాద్ :** పేర్లు మారతాయి..కానీ ఆ ఉగ్రమూకల లక్ష్యం ఒక్కటే. భారత్‌లో విధ్వంసాలు సృష్టిస్తూ దేశాన్ని అన్ని విధాలుగా అస్థిరపర్చడమే ఆ ఉగ్రసంస్థల ఉమ్మడి ఎజెండా. నేరుగా సరిహద్దుల్లో భారత్‌తో తలపడలేని పాకిస్తాన్ వంటి శత్రు దేశాలు భారత్‌లోనే ఉగ్రవాద భావజాలాన్ని పెంచి పోషిస్తూ.. వారికి అవసరమైన ఆయుధాలు, పేలుడు పదార్థాలు, ఇతర సాంకేతిక, ఆర్థిక సహాయం అందజేస్తున్నాయి. ఈ క్రమంలో లష్కర్-ఏ-తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్, జైష్-ఏ- మహ్మద్, ఇండియన్ ముజాహిదీన్.. ఇలా ఎన్నో ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు భారత్‌లో విధ్వంసాలకు ప్రయత్నించాయి. స్థానికంగా ఉన్నకొందరు యువకులనే మానవ వనరులుగా మార్చుకుని, ఉగ్రవాదం నూరిపోసి విధ్వంసాలు సైతం సృష్టించాయి. ముంబై మారణహోమం, హైదరాబాద్ గోకుల్ చాట్ పేలుడు? ఇలా దేశవ్యాప్తంగా అనేక నగరాలపై ఉగ్రవాద రక్తపు మరకలు ఉన్నాయి. అయితే గత దశాబ్దకాలంగా భారత ప్రభుత్వం ఉగ్రవాదంపై అనుసరిస్తున్న కఠిన వైఖరి కారణంగా ఈ తరహా విద్రోహ చర్యల్ని నిఘా సంస్థలు, భద్రతా బలగాలు ముందుగానే పసిగట్టి అడ్డుకుంటున్నాయి. పాకిస్తాన్ ప్రేరేపిత సీమాంతర ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న కాశ్మీర్‌లో కేవలం భద్రతా బలగాలను, పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని దాడులకు చేస్తుంటాయి. కాశ్మీర్ వెలుపల సామాన్య పౌరులే లక్ష్యంగా భారీ ప్రాణనష్టం సృష్టించేందుకు విధ్వంస రచన చేస్తుంటాయి. ఈ తరహా దుశ్చర్యలను నిఘా సంస్థలు, దర్యాప్తు సంస్థలు, భద్రతా బలగాలు ముందుగానే పసిగడితే భారీ విధ్వంసాలను అడ్డుకోవచ్చు. ఇప్పుడు తాజాగా అలాంటి ఉదంతమే దేశంలో చోటుచేసుకుంది. హిజ్బ్-ఉత్-తాహిర్ (ఊబీ) పేరుతో భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలను చాపకింద నీరులా విస్తరిస్తున్నట్టు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఔఎం) గుర్తించింది. ఈ మేరకు దేశవ్యాప్తంగా పోలీస్, భద్రతా సంస్థలను అప్రమత్తం చేసింది.దేశంలో పెరుగుతున్న ఉగ్రవాద సంస్థ హిజ్బ్-ఉత్-తహ్రీర్ (ఊబీ) నెట్‌వర్క్‌పై జాతీయ దర్యాప్తు సంస్థ (ఔఎం) అప్రమత్తమైంది. ఇస్లామిక్ స్టేట్ (మిూమిూ) ఉగ్రవాద సంస్థ తర్వాత భారత్‌కు ఈ ఉగ్రవాద సంస్థ అతిపెద్ద ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల జరిగిన రెండు రోజుల ఉగ్రవాద వ్యతిరేక సదస్సులో ఈ సంస్థ దేశానికి పెద్ద ముప్పుగా పరిణమిస్తోందని ఔఎం అభిప్రాయపడింది. దేశంలో ముఖ్యంగా దక్షిణాదిన ఉన్న తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో హిజ్బ్-ఉత్-తహ్రీర్ సంస్థకు స్లీపర్ సెల్స్ ఉన్నట్లు కేంద్ర ఏజెన్సీ అనుమానిస్తోంది. ఈ సంస్థ బంగ్లాదేశ్‌లోనూ చురుగ్గా కార్యాకలాపాలు సాగిస్తోంది. ఇటీవలనే కేంద్ర ప్రభుత్వం ఈ సంస్థను ఉగ్రవాద సంస్థగా ప్రకటించి నిషేధించింది. ఈ సంస్థ అనేక ఉగ్రవాద కార్యకలాపాలలో పాల్గొంటున్నదని, అమాయక యువతను ఉగ్రవాద సంస్థల్లో చేరేలా ప్రేరేపించడం, ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమీకరించడం వంటి కార్యాకలాపాలకు పాల్పడుతోందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సంస్థ జాతీయ భద్రతకు, దేశ సార్వభౌమత్వానికి తీవ్రమైన ముప్పుగా పేర్కొంది. జిహాద్, ఉగ్రవాద కార్యకలాపాల ద్వారా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోయడం ద్వారా భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ దేశాలను స్థాపించడమే హిజ్బ్-ఉత్-తాహిర్ (ఊబీ) ఉగ్రవాద సంస్థ లక్ష్యం అని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థకు, దేశ అంతర్గత భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమిస్తోందని వెల్లడించింది. ఇందులో భారతీయ పౌరులను మతం పేరుతో ఆకట్టుకుంటూ మైండ్ వాష్ చేసి ఉగ్రవాదులుగా మార్చుతోంది. ఇందుకోసం సామాజిక మాధ్యమాలను విస్తృతంగా ఉపయోగించుకుం టోందని ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. ఈ సంస్థతో సంబంధం ఉన్న పలువురు అనుమానిత ఉగ్రవాదులను ఎన్ఐఏ అరెస్టు చేసింది. హిజ్బ్-ఉత్-తహ్రీర్ ప్రధాన కార్యాలయం లెబనాన్‌లో ఉంది. భారతదేశాన్ని ఇస్లామిక్ దేశంగా మార్చడం కోసం పనిచేస్తోంది. తాజాగా ఈ సంస్థతో సంబంధం ఉన్న 17 మంది అనుమానిత ఉగ్రవాదులపై ఎన్ఐఏ ఛార్జ్ షీట్ కూడా దాఖలు చేసింది.

# వికారాబాద్ ఫార్మాసిటీ ఘటనపై హరీష్ రావు ఫైర్

**హైదరాబాద్, నవంబర్ 11:** వికారాబాద్ జిల్లా ఫార్మాసిటీ ఘటనపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. గరీబీ హటావో అని ఇందిరా గాంధీ గారు పిలుపునిస్తే.. ఫార్మా సిటీ పేరుతో పచ్చని పంట పొలాల నుంచి కిసాన్ హటావో అని పిలుపునిస్తున్నారు రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. రేవంత్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందన్నారు. ఆ రాయి ఈరోజు ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వికారాబాద్ రైతన్నల నెత్తిన పడిందన్నారు. అందుకే రైతులు రేవంత్ మీద ఉన్న కోపాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారుల మీద చూపుతున్నారని తెలిపారు. రేవంత్ చేస్తున్న అసమర్థ పాలనకు ఐఏఎస్ లు, ప్రభుత్వ అధికారులు ప్రజాగ్రహానికి గురవుతున్నారని తెలిపారు. ఫార్మా సిటీ కోసం కేసీఆర్ హైదరాబాద్‌కు దగ్గరగా కాలుష్యం లేకుండా జీరో వ్యర్థాలతో 15 వేల ఎకరాలు సేకరించి సిద్ధం చేసినట్లు తెలిపారు. పర్యావరణం, అటవీ సహా అన్ని రకాల అనుమతులు వచ్చిన దాన్ని పక్కన బెట్టి పచ్చటి పొలాల్లో ఫార్మా చిచ్చు బెడుతున్నారంటూ మండిపడ్డారు. జహీరాబాద్ న్యాల్కల్ మండలంలోనూ దాదాపు ఇదే పరిస్థితి ఉందన్నారు.



ఫార్మాసిటీ కోసం సేకరించిన భూమిని తన రియల్ ఎస్టేట్ దందా కోసం వినియోగించే కుట్రతో ఈ సమస్య మొదలైందన్నారు. "నీ మీద, నీ పాలన మీద తిరగబడని వర్గం ఏదైనా ఉందా రేవంత్ రెడ్డి.. ఇప్పటికైనా పిచ్చి పనులు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని, పచ్చని పొలాల్లో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి" అని హరీష్ రావు డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా లగ్గిచర్లలో ఫార్మా విలేజ్‌పై అభిప్రాయ సేకరణ తీవ్ర ఉద్రిక్తంగా మారింది. కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై మహిళా రైతు చేయిచేసుకుంది. వెనుక నుంచి కలెక్టర్ భుజంపై కొట్టడం కలకలం రేపింది. ఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా రైతులు ఆందోళనకు దిగారు. కలెక్టర్ అధికారుల కార్లపై రాళ్లు రువ్వారు. రైతుల దాడిలో మూడు వాహనాలు ధ్వంసమయ్యాయి.

## ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త..

-మొదటిపేజీ తరువాయి

పాస్ కలిగిన ప్రయాణికులు ఈ రాయితీని పొందే అవకాశం ఉంటుంది. వచ్చే ఏడాది జనవరి 31వ తేదీ వరకు 10 శాతం రాయితీ అమల్లో ఉండనుంది.

అయితే హైదరాబాద్ నగరంలో సుమారు 70 వేల వరకు మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాసులు ఉన్నాయి. ఈ బస్ పాసులు కలిగిన ఉన్నవారు వీకెండ్‌లో సొంతూళ్లకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఆ పాసులు కలిగి ఉన్న వారి సౌకర్యార్థం ఏసీ సర్వీసుల్లో 10 శాతం రాయితీని ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. సంస్థ అధికారిక వెబ్‌సైట్ లో ముందస్తు రిజర్వేషన్ చేసుకుని కూడా రాయితీ పొందొచ్చు. జనరల్ బస్‌పాస్ దారులు 10 శాతం డిస్కౌంట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాం అని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు.

## మీ పని అయిపోయింది

-మొదటిపేజీ తరువాయి

అందజేసిన అనంతరం సీఎం మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని నిరుద్యోగ యువత, ఉద్యోగాలను సాధించుకోవాలన్న లక్ష్యంతో సాధించుకున్నారన్నారు. కానీ గత ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పించే విషయంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించి, వారి గురించి ఆలోచించిన పరిస్థితి లేదన్నారు.దీనితో తాను ఎన్నికల సమయంలో మిమ్మల్ని నమ్మించిన వారి ఉద్యోగాలు ఊడగొట్టండి.. మీకు ఉద్యోగాలు వస్తాయని హామీ ఇచ్చానని, అధికారంలోకి వచ్చిన మరుక్షణం 10 నెలల్లో 50 వేల ఉద్యోగాలు అందించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రూప్-1 పరీక్షను తెలంగాణలో 12 ఏళ్లుగా నిర్వహించలేదని, తమ ప్రభుత్వం వచ్చిన అనంతరం 563 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ప్రకటించి ఎన్ని కష్టాలు ఎదురైనా చిట్టచివరకు పరీక్షలను విజయవంతంగా నిర్వహించామన్నారు.ఇక మాజీ సీఎం కేసీఆర్ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి సెటైరికల్ కామెంట్స్ చేశారు. బడికి ఎగ్గొట్టే వారిని చూసి ఉంటామని, కానీ నేడు ప్రజలు ఇచ్చిన బాధ్యతను కూడా మరిచి అసెంబ్లీకి రాని వారిని తెలంగాణ రాష్ట్రంలో చూస్తున్నామన్నారు. అసెంబ్లీకి రావాలని తాము పదేపదే కోరాల్సిన పరిస్థితి ఏర్పడిందని, తెలంగాణ సమాజం గత పాలకులను ఎప్పుడో మరిచిపోయిందంటూ విమర్శించారు.కొంతమంది దీపావళి పండుగ రోజు చిచ్చుబుడ్లకు బదులుగా, సారా బుడ్లతో దీపావళి పండుగను జరుపుకుంటున్నారని, ఇటువంటి వారిని సామాజిక బహిష్కరణ చేయాలన్నారు. కేసీఆర్ వాస్తు కోసం సచివాలయం, ప్రగతి భవన్ కట్టుకుండు కానీ.. రెసిడెన్షియల్ స్కూల్స్ ఒక్కటి కూడా నిర్మించలేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఇటువంటి వారు ఆదర్శమా అంటూ ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన శ్రీకాంత్ ఆచారి ఇషాంత్ రెడ్డి వారిని ఆదర్శంగా తీసుకోవాలా లేదా అన్నది తెలంగాణ సమాజం ఆలోచించాలన్నారు. పక్క రాష్ట్రాల నుండి వస్తున్న గంజాయి రవాణాను అడ్డుకోవడంలో రవాణా శాఖ కీలకపాత్ర పోషించిందని, నూతన ఉద్యోగాలకు ఎంపికైన వారు తమ విధి నిర్వహణలో, మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలన్నారు.

## బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్

-మొదటిపేజీ తరువాయి



బీజేపీ తో అంటకాగుతోందని విమర్శించారు. మహారాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నాటి నుంచి పక్కా ప్రణాళికతో బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తుందని, పదేపదే తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజా ప్రభుత్వంపై విషం చిమ్ముతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళల ఉచిత ప్రయాణ పథకంపై బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, కానీ.. ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా అత్యవసర సమయాల్లో చేతిలో రూపాయి లేకున్నా మహిళలు ఉచిత ప్రయాణాలు చేయగలుగుతున్నారని వివరించారు. ప్రజా సంక్షేమాన్ని జీర్ణించుకోలేక ఆటో డ్రైవర్లను ఉసిగొల్పుతున్నారన్న మంత్రి సీతక్క.. ఓలా, ఉబర్ క్యాబ్లు, బైక్లు తెచ్చినప్పుడు ఆటో డ్రైవర్లు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు.రుణమాఫీ చేస్తామని ప్రకటించి, ప్రజల్ని మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీ.. ఇప్పుడు రైతులపై లేని ప్రేమ కురిపిస్తుండడం విడ్డూరంగా ఉందని అన్నారు. కేసీఆర్ హయాంలో 20 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేదని, వారు విడుదల చేసిన డబ్బులు.. రైతులకు బ్యాంకు వడ్డీల? చెల్లించేందుకు సైతం సరిపోలేదని అన్నారు.

## ఇది ప్రజాపాలన కాదు..
## ప్రజలు తిరగబడుతున్న పాలన.. కేటీఆర్ ట్వీట్



**హైదరాబాద్ :** వికారాబాద్ జిల్లాలో ఫార్మా సిటీకి వ్యతిరేకంగా ప్రభుత్వ అధికారులపై ప్రజలు తిరగబడ్డ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులపై రైతులు, మహిళలు కర్రలు, రాళ్లతో దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ.. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజలు తిరగబడుతున్న పాలన.. ఏడాదిలోనే ఎదురీదుతున్న పాలన అని పేర్కొన్నారు. ఆంక్షలు పెట్టి.. ప్రజాకాంక్షలను తొక్కేస్తామంటే తెలంగాణ నేల ఊరుకోదు.. తిరగబడుతుంది.. తరిమికొడుతుంది.. తస్మాత్ జాగ్రత్త అని కేటీఆర్ హెచ్చరించారు. ఫార్మా రైతులకు న్యాయం చేస్తామని కల్లిబొల్లి కబుర్లు చెప్పినోళ్లు.. సెక్యూరిటీ లేకుండా నీ సొంత జిల్లా దుద్యాల మండలంకు వచ్చే దమ్ముందా? అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. మీ మోసాలకు అధికారులను ఎందుకు బలిపశువులు చేస్తారు? అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జై తెలంగాణ..జై జై తెలంగాణ!! అని కేటీఆర్ తన ట్వీట్ చివర్లో రాసుకొచ్చారు.

## సర్వేలో అడుగుతున్న ప్రశ్నలకు జనం భయపడుతున్నారు : ఎమ్మెల్యే తలసాని

**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే(%ఝుర్వ ంబతీజవఎ%) తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోందని, ప్రభుత్వం కూడా అబాసు పాలవుతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ (%మీూా ఖశ్రీఖయిఖఅఱ%)విమర్శించారు. సోమవారం ఆయన బన్సీలాల్ పేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులాల వారీగా జనాభాను గుర్తించేందుకు చేపట్టిన కుల గణన సర్వేకు 75 అంశాలతో కూడిన ప్రొఫార్మా ఎందుకని ప్రశ్నించారు. సర్వే కోసం వెళ్లే ఎన్యుమరేటర్లు సైతం ప్రజల నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తు చేశారు. సర్వేలో అడుగుతున్న వివరాలను చూసి ప్రజలు అవాక్కు అవుతున్నారని చెప్పారు. ఈ సర్వే వల్ల ఎలాంటి ఉపయోగం ఉండబోదని, కేవలం కాలయాపన, ప్రజలను మభ్య పెట్టేందుకే సర్వే చేపట్టినట్లు ఉందని విమర్శించారు. పొంతనలేని సమాచారం అడుగుతుండటం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సర్వేను వ్యతిరేకిస్తున్నారని వివరించారు. నాడు కేసీఆర్ ఆధ్వర్యంలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రోజులోనే సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. సర్వే పూర్తి కాకుండా, బీసీ రిజర్వేషన్‌లు తేల్చకుండా సర్పంచ్ ఎన్నికలపై ఎలా ప్రకటన చేస్తారని ప్రశ్నించారు.

# బోనస్ ఆపడానికి ఎత్తుగడలు

**కరీంనగర్ :** రైతులకు బోనస్ చెల్లించకపోవడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్ల పైసలన్నీ మిత్తీతో సహా కేంద్రమే చెల్లిస్తోందన్నారు. అయినప్పటికీ వడ్లు కొనివ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన మిత్తీతో సహా నొప్పి ఏందని ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టు లో ధాన్యం కొనుగోళ్లను కేంద్రమంత్రి బండి సంజయ్ పరిశీలించారు. వడ్ల కొనుగోలులో రైతులు పడుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. 'నేషనల్ హైవేపైన వడ్లు పోశారు? ఎన్నాళ్లయింది? వడ్లు కొంటున్నారా? బోనస్ ఇచ్చారా? కనీస మద్దతు ధర ఇస్తున్నారా? తాలు, తరుగు, తేమ లేకుండా వడ్లు కొంటున్నారా?"అని అడిగారు. నెలరోజులైనా వడ్లు కొనడం లేదని, అడ్డికి పావుశేరు బ్రోకర్లకు అమ్ముకోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వరికోసి నెలరోజులు అవుతున్నా ఇంకా కొనుగోలు కాలేదని...ప్రతి ఏటా నష్టపోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని తెలిపారు. రైతుల సమస్యలను విన్న బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఫైర్ అయ్యారు. మిత్తీతో సహా వడ్ల పైసలన్నీ కేంద్రమే ఇస్తోందని తెలిపారు. సుతిలి తాడుసహా రవాణా ఖర్చులన్నీ కేంద్రం భరిస్తోందని ఇలాంటి పరిస్థితుల్లో వడ్ల కొనడానికి మీకున్న నొప్పేందని ప్రశ్నించారు. వడ్ల కొనుగోలు



విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యాక్షన్ ప్లాన్ కు, ఆచరణకు పొంతనే లేదన్నారు. కొనుగోలు కేంద్రాలు కూడా నేటికీ పూర్తిగా ప్రారంభించలేదని పేర్కొంటూ సర్కార్ గణాంకాలతోసహా వివరిస్తూ కాంగ్రెస్ ను తూర్పారపట్టారు. ఈ వానా కాలం సీజన్ లో 95 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గత నెల అక్టోబర్ ఒకటో తేదీ నుండే వడ్లు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. 7,572 వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినం, అక్టోబర్ నెలలోనే 8 లక్షల మెట్రిక్ టన్నులు, నవంబర్ లో 33 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కొనుగోలు చేస్తామని చెప్పారు. ఏ నెల ఎన్ని లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కొనాలో కూడా యాక్షన్ ప్లాన్ ప్రకటించారు. కానీ నవంబర్ 10 వరకు ప్రభుత్వ లెక్కల ప్రకారం 20 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కూడా కొనుగోలు చేయలేదన్నారు. రైతులు ఇంత గోస పడుతుంటే ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలు కూడా ఓపెన్ చేయలేదంటే ఏమనాలని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 7,572 వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పుడు...6017 కేంద్రాలు మాత్రమే ఓపెన్ చేసిన్రు. ఇంకా 1724 కేంద్రాలు ఇంకా ఓపెనే చేయలే.. మరి ఈ ప్రభుత్వాన్ని ఏమనాలన్నారు. గతేడాదితో పోలిస్తే కూడా ఈసారి చాలా తక్కువ వడ్లు కొన్నారని తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి 2 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొన్నారని తెలిపారు. ఈసారి లక్ష మెట్రిక్ టన్నులు కూడా కొనలే. అందుకే నేను పదేపదే చెబుతున్న. రైతులు, తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లయిందని... పోనీ వడ్లు రాలేదా? అంటే... ఇప్పటికే 30 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా వడ్లు వచ్చినయ్. రైతులంతా నెలరోజులు కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లు పోసి ఎదురు చూసిన్రు. రోడ్లపైన రాశులు పోసిన్రు.. అయినా ప్రభుత్వం వడ్లు కొనకుండా అరిగోస పెట్టడంతో విసిగిపోయిన రైతులు అడ్డికి పావుశేరుకు మిల్లర్లకు అమ్ముకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# వికారాబాద్‌లో కలెక్టర్‌పై దాడి

**హైదరాబాద్ :** విరాకాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. స్థానిక రైతులు కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారుల వాహనాలపై రాళ్లు, కర్రలతో దాడి చేశారు. దీంతో పోలీసులు అప్రమత్తమై ఆందోళన కారులను అడ్డుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. ఫార్మా సంస్థ ఏర్పాటుకు సంబంధించి భూసేకరణకోసం దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన రైతులతో ప్రభుత్వం కొద్దికాలంగా సంప్రదింపులు జరుపుతోంది. ఫార్మా సంస్థ ఏర్పాటును రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఫార్మా పరిశ్రమ ఏర్పాటుకోసం అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని దుద్యాల శివారులో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కడా) ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగనాయక్, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ తదితరులు వెళ్లారు. దుద్యాల శివారులో ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేస్తే.. రైతులు మాత్రం లగచర్లలోనే ఉండిపోయారు. దీంతో కలెక్టర్, అధికారులు రైతులు ఉన్న ప్రాంతానికి వెళ్లారు. కలెక్టర్, అధికారుల వాహనాలు గ్రామం వద్దకు చేరుకోగానే రైతులు ఒక్కసారిగా రాళ్లు, కర్రలతో దాడికి దిగారు. ఈ రాళ్లదాడిలో మూడు వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఈ క్రమంలో కలెక్టర్, అధికారులు రైతులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అయినా వినకుండా కొందరు స్థానికులు అధికారులపై దాడికి పాల్పడ్డారు. ఓ అధికారిని కర్రలతో కొట్టారు. కలెక్టర్ పైనా ఓ మహిళ చేయి చేసుకోవటంతో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు అప్రమత్తమై రైతులను అదుపుచేసే ప్రయత్నం చేశారు. గ్రామంకు భారీగా పోలీసు బలగాలు చేరుకొని రైతులను అడ్డుకున్నారు.

**రేవంత్ పై ఆగ్రహం..అది**

విరాకాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. స్థానిక రైతులు కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారుల వాహనాలపై రాళ్లు, కర్రలతో దాడి చేశారు. దీంతో పోలీసులు అప్రమత్తమై ఆందోళనకారులను అడ్డుకున్నారు. ఈ ఘటనపై మాజీమంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సంస్థ ఏర్పాటుకు సంబంధించి



భూసేకరణ కోసం.. దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన రైతులతో ప్రభుత్వం కొద్దికాలంగా సంప్రదింపులు జరుపుతోంది. ఫార్మా సంస్థ ఏర్పాటును రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఫార్మా పరిశ్రమ ఏర్పాటు కోసం అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని దుద్యాల శివారులో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగనాయక్, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ వెళ్లారు. దుద్యాల శివారులో ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేస్తే.. రైతులు మాత్రం లగచర్లలోనే ఉండిపోయారు. దీంతో కలెక్టర్, అధికారులు రైతులు ఉన్న ప్రాంతానికి వెళ్లారు. కలెక్టర్, అధికారుల వాహనాలు గ్రామం వద్దకు చేరుకోగానే రైతులు ఒక్కసారిగా రాళ్లు, కర్రలతో దాడికి దిగారు. ఈ రాళ్లదాడిలో మూడు వాహనాలు ధ్వంసం అయ్యాయి. కలెక్టర్, అధికారులు రైతులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. వినకుండా కొందరు అధికారులపై దాడికి పాల్పడ్డారు. ఓ అధికారిని కర్రలతో కొట్టారు. కలెక్టర్ పైనా ఓ మహిళ చేయి చేసుకుంది. దీంతో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు అప్రమత్తమై రైతులను అదుపుచేసే ప్రయత్నం చేశారు. ఘటనపై మాజీమంత్రి, బీఆర్ఎస్ ముఖ్యనేత హరీష్ రావు స్పందించారు. సీఎం రేవంత్‌పై విమర్శలు గుప్పించారు. 'గరీబి హటావో అని ఇందిరా గాంధీ పిలుపునిస్తే.. ఫార్మా సిటీ పేరుతో పచ్చని పంట పొలాల నుండి కిసాన్ హటావో అని పిలుపునిస్తున్నడు రేవంత్ రెడ్డి. రేవంత్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా తయారైంది. ఆ రాయి ఈరోజు ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వికారాబాద్ రైతన్నల నెత్తిన పడింది' అని హరీష్ రావు విమర్శించారు. రేవంత్ మీద ఉన్న కోపాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారుల మీద చూపుతున్నారు. రేవంత్ చేస్తున్న అసమర్థ పాలనకు ఐఏఎస్‌లు, ప్రభుత్వ అధికారులు ప్రజాగ్రహానికి గురవుతున్నారు. ఫార్మా సిటీ కోసం కేసీఆర్ హైద్రాబాద్‌కు దగ్గరగా, కాలుష్యం లేకుండా, జీరో వ్యర్థాలతో 15 వేల ఎకరాలు సేకరించి సిద్ధం చేసిండు. పర్యావరణం, అటవీ సహా అన్ని రకాల అనుమతులు వచ్చిన దాన్ని పక్కన బెట్టి పచ్చటి పొలాల్లో ఫార్మా చిచ్చు బెడుతున్నడు' అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. 'జహీరాబాద్ న్యాల్కల్ మండలంలోనూ దాదాపు ఇదే పరిస్థితి. ఫార్మసిటీ కోసం సేకరించిన భూమిని తన రియల్ ఎస్టేట్ దందా కోసం వినియోగించే కుట్రతో ఈ సమస్య మొదలైంది. నీ మీద, నీ పాలన మీద తిరగబడని వర్గం ఏదైనా ఉందా రేవంత్ రెడ్డి? ఇప్పటికైనా పిచ్చి పనులు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని, పచ్చని పొలాల్లో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం' అని హరీష్ ట్వీట్ చేశారు.

## ఆరోగ్య శ్రీ సేవలను పొందడం

# ప్రజలు హక్కుగా భావించాలి

**ప్రభుత్వ ఆస్పత్రులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**సీఎం సహాయ నిదితో నిరుపేదలకు ఆర్థిక భరోసా**

**ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**

ఆరోగ్యశ్రీ సేవలను పొందండం ప్రజలు హక్కుగా భావించాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సోమవారం రాయికల్ మండలం 102 మందికి రు. 48.21లక్షలు చెక్కులు, సారంగాపూర్, బీర్ పూర్ మండలాలకు చెందిన 104 మందికి రు.57.18 లక్షలు మొత్తం రు.1 కోటి 5 లక్షల విలువైనసీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు జీవన్ రెడ్డి పంపిణీ చేశారు. సీఎం సహాయ నిది చెక్కులు తీసుకునేందుకు వచ్చిన లబ్ధిదారులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేరు పేరున పలుకరిస్తూ..ఆప్యాయంగా మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు..ప్రజలకు విద్యా, వైద్య ఉచితంగా అందించండం ప్రభుత్వ బాధ్యత గా భావించి సీ ఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సదుపాయాలు మెరుగు పర్చడంతోపాటు, ఆరోగ్య శ్రీ తో కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ లో ఉచిత వైద్య సేవలను 5 లక్షల నుండి రు.10 లక్షలు పెంచారని, ప్రజలు ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్య సేవలు పొందాలని,అలాగే



ప్రజలు ఆరోగ్య శ్రీ వైద్య సేవలు వినియోగించుకోవడం హక్కుగా భావించాలన్నారు. ఆరోగ్య శ్రీ లో లేని వైద్య సేవలకు నిరుపేదలకు ఆర్థికంగా తోడుగా నిలిచేందుకు, ఆర్థిక భరోసా కల్పించేందుకు సీ ఏం సహాయ నిది తోడ్పడుతుందని చెప్పారు. ఆరోగ్య శ్రీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటు లో ఉండి సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు..ఎవరికి ఏ ఆపద ఉన్న నేనున్నాను.. ఫోన్ చేస్తే సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు మసర్థి రమేష్, జితేందర్ యాదవ్, కొండ్ర రామచంద్రారెడ్డి, గోపు రాజిరెడ్డి,ఎన్నం మధుకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్న బెల్లంపల్లి మైనార్టీ ప్రెసిడెంట్



**బెల్లంపల్లి,నవంబర్11(సూర్య రేఖ)** హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పుట్టినరోజును పురస్కరించుకొని బెల్లంపల్లి మైనారిటీ ప్రెసిడెంట్ అలీ భాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. నూతన ఉత్సాహం వచ్చిందని అన్నారు. వారి కొడుకు అయాంతాజ్ కి రాష్ట్ర మైనారిటీ సీనియర్ నాయకులు సోహెల్, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, కేసీఆర్ బుక్స్ అందించడం జరిగిందన్నారు. అంతేకాక మాజీ మంత్రి హరీష్ రావు, మహమ్మద్ అలీ, సునీత లక్ష్మారెడ్డి, పొన్నాల లక్ష్మయ్యలను కలిశారు. వారితో పాటు బెల్లంపల్లి 28వ వార్డు మహిళా ప్రెసిడెంట్ నాజిమా, హైదరాబాద్ మైనారిటీ నాయకులు,అఫ్రోజ్ పటేల్, రియాజ్, సోహెల్, అబాస్,అబ్జాల్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌కు హరీశ్ సవాల్



**హైదరాబాద్ :** రైతు రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పి.. రైతులను మోసం చేసింది. ఇక్కడి ప్రజలను మోసం చేసింది చాలదన్నట్లు.. ఇప్పుడు మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి అక్కడికి వెళ్లి ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శించారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీల అమలుపై ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఆరు హామీల్లో మొదటి హామీనే అమలు చేయలేదని విమర్శించారు. కానీ, రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు వెళ్లి అబద్ధాలు చెబుతున్నారని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రూ. 2500 ఇస్తామని హామీ ఇచ్చింది.. ఇప్పటికీ 11 నెలలు అవుతోంది.. మహిళలకు డబ్బులు ఇచ్చారా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. మహారాష్ట్రకు వెళ్లి మాత్రం తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసినట్లు చెబుతున్నారని రేవంత్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 40లక్షల మందికి రుణమాఫీ జరిగిందని ఏఐసీసీ ట్విటర్ లో ప్రచారం చేస్తోంది.. 20లక్షల మంది రైతులకే రుణమాఫీ జరిగింది.. ఇంకా 22లక్షల మందికి రుణమాఫీ చేయాల్సి ఉంది. ఆలస్యంగా చేసిన రుణమాఫీ వల్ల రైతులు వడ్డీ కట్టాల్సి వచ్చిందని హరీశ్ రావు అన్నారురైతు భరోసా ఇప్పటి వరకు ఇవ్వలేదు. వరికి బోనస్ తెలంగాణలో ఎక్కడైనా ఇస్తున్నారా? రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదని మహారాష్ట్రలో రేవంత్ ఎందుకు చెప్పలేదని హరీశ్ రావు ప్రశ్నించారు. 10నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రచారం చేసుకుంటున్నారు.. మహారాష్ట్రలో కాంగ్రెస్ మోసం చేసే విధంగా మ్యానిఫెస్టోలో పెట్టింది. మహారాష్ట్రలో తప్పుడు పత్రికా ప్రకటనలు ఇస్తున్నారు. 24గంటల విద్యుత్ ఘనత కేసీఆర్ కే దక్కుతుందని హరీశ్ రావు అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్విస్ట్

**హైదరాబాద్ :** తెలంగాణలో గత ప్రభుత్వం చేసిన నిర్వాకాలకు నిలువెత్తు నిదర్శనం ఫోన్ ట్యాపింగ్ కేసు. ప్రతిపక్షనేతలు, అధికారుల ఫోన్లు ట్యాప్ చేస్తూ వారికి కదలికలపై గత ప్రభుత్వం నిఘా పెట్టింది. అంతేకాదు.. అనుమానం ఉన్న సొంత మా పార్టీ నేతలు కూడా బాధితుల జాబితాలో ఉన్నారనే వాదన కూడా ఉంది. ఇక్కడితో ఆగినా రకంగా ఉండేది. న్యాయమూర్తుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయనే వారు కూడా చాలా మంది ఉన్నారు. ఇంకా లోతుగా విచారిస్తే మరిన్ని సంచలనాలు బయటపడే అవకాశం లేకపోలేదు. బీఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు నోటీసులు వెళ్లాయి. విచారణకు హాజరుకావాలని నోటీసులిచ్చారు పోలీసులు. అయితే ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావుకు ఇటీవల అమెరికా గ్రీన్ కార్డు మంజూరు చేసింది. దీంతో ఈ కేసు కీలక మలుపు తిరిగింది. ప్రభాకర్ రావు డైరెక్షన్‌లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఈ కేసులోని నిందుతులంతా స్టేట్మెంట్ ఇచ్చారు. అయితే.. ముందుగానే ఇదంతా గ్రహించిన ఆయన పక్కా ప్లాన్ చేసి అమెరికాకు పరార్ అయ్యారు. అమెరికాలోని ఉన్న తన కుటుంబ సభ్యుల ద్వారా గ్రీన్‌కార్డుకు అప్లై చేసుకున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎలక్షన్ రిజల్ట్స్ రాకముందు నుంచే అమెరికాలో సెటిల్ అవ్వడానికి ఏర్పాట్లు మొదలు పెట్టారు. ఇక కేసు నమోదైన మరుసటి రోజే తిరుపతి మీదుగా చెన్నై వెళ్లి అక్కడి నుంచి ఆయన అమెరికాకు పారిపోయారు. కేసులో ప్రధాన నిందితుడికి అమెరికా గ్రీన్ కార్డు మంజూరు చేయడం విచారణ అధికారులకు ఒకింత తలనొప్పి తప్పదని అనిపిస్తోంది. అయితే.. అధికారులు కూడా ప్లాన్ బీ రెడీ చేసుకున్నట్టు తెలుస్తోంది. ఆయన కార్డుకి ఎప్పుడు అప్లై చేశారు? పర్మిషన్ ఎప్పుడు వచ్చింది అనే విషయాలపై ఆరా తీస్తున్నారు. రెడ్ కార్నర్ నోటీసులు త్వరగా ఇంటర్ పోల్‌కు అందించేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికి సీబీఐ సాయం కూడా కోరే అవకాశం ఉంది. మొత్తానికి గ్రీన్ కార్డు మంజూరుతో కేసు విచారణ మరో మలుపు తిరిగిందనే చెప్పాలి.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

**మౌలానా అబుల్ కలాం ఆజాద్ యూత్ అధ్యక్షులు ముజహిద్ ఆదిల్**

**ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు..**

**జగిత్యాల :** భారతరత్న, దేశ మొదటి మాజీ విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివని మౌలానా అబుల్ కలాం ఆజాద్ యూత్ అధ్యక్షులు ముజహిద్ ఆదిల్ అన్నారు. సోమవారం పట్టణంలోని తీన్ ఖని చౌరస్తా వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం మరువలేనిదని, దేశ స్వాతంత్ర్యం అనంతరం దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా విశేష సేవలందించి, దేశంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి అనేక చర్యలు చేపట్టారన్నారు. దేశ మహనీయుల జయంతులు, వర్ధంతులు అధికారికంగా నిర్వహిస్తున్నప్పటికీ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలు నిర్వహించకపోవడం సరికాదని, రానున్న భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని, జగిత్యాల పట్టణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

# విద్య ద్వారానే సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమవుతుంది





**దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం మౌలానా అబుల్ కలాం చేసిన త్యాగాలు మరువలేనివి..**

**ఉప్పర్ పల్లిలో ఘనంగా మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలు..**

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**


**రాజేంద్రనగర్,నవంబర్11** దేశ విద్యావ్యవస్థను తీర్చిదిద్దిన వ్యక్తి, పరిపాలనదక్షుడు మౌలానా అబుల్‌కలాం ఆజాద్ అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్,ఉప్పర్ పల్లిలోని హ్యాపీ హెూమ్స్ లో ముజామిల్ ఆధ్వర్యంలో భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...విద్యావ్యవస్థలో ఆయన చేసిన విప్లత్మకమైన మార్పులను కొనియాడారు. క్రమశిక్షణ, ఆలోచనతో యువత ముందుకు వెళ్లాలని ఆకాక్షించారు.విద్య ద్వారానే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఆజాద్ మైనార్టీల అభ్యున్నతికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. అబుల్ కలామ్ ఆజాద్ దేశ స్వాతంత్ర్యంకోసం, దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం చేసిన త్యాగాలను గుర్తు చేశారు.11 ఏళ్ల విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలందించి-జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు.ఆయన చేసిన సేవలకు గుర్తింపుగానే ఏటా నవంబరు 11వ తేదీని జాతీయ విద్యా





దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మైనారిటీ వర్గాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అగ్రస్థానంలో నిలుస్తారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలందించారన్నారు.

## బెల్లంపల్లిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**ఆర్ డిఎంఏలో ఫిర్యాదు చేసిన ఎంసీపీఐయు నాయకుడు బస్సులేటి వెంకటేష్**




**బెల్లంపల్లి,నవంబర్11(సూర్య రేఖ)** బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐయు నాయకుడు బస్సులేటి వెంకటేష్ వరంగల్ ఆర్‌డీఎంఏలో అధికారులను కోరారు. ఈ మేరకు వరంగల్ ఆర్‌డీఎంఏలో ఆయన సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అక్రమ నిర్మాణాలపై స్థానిక ఆర్డీవో, తహశీల్దార్, మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా కూడా పట్టించుకోవడంలేదని ఆరోపించారు.అక్రమ నిర్మాణాలు వాటికి సహకరించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బీదవాడు చిన్న షెడ్డు వేసుకుంటే కుల గొట్టే అధికారులు డబ్బులు ఉన్నవారికి సహకరించడం ఏంటని ప్రశ్నించారు.బెల్లంపల్లిలో భవన నిర్మాణం చేసుకునేవారు వరంగల్ ఆర్ డిఎంఏ నుంచి పర్మిషన్ తెచ్చుకున్నామని అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ కట్టడాలను అరికట్టాలని ఎంసీపీఐయు పార్టీ తరపున డిమాండ్ చేశారు.

## ఇంటి అద్దె కట్టలేదని..యువతిపై కత్తితో దాడిచేసిన ఇంటి యజమాని





**రాజేంద్రనగర్,నవంబర్11** నగర శివార్లలోని అత్తాపూర్‌లో దారుణం చోటుచేసుకుంది.ఇంటి కిరాయి చెల్లించలేదని యజమాని చేసిన పని యువతి ప్రాణాల మీదకు తెచ్చింది. అత్తాపూర్ హసన్‌నగర్‌లోని ఓ ఇంట్లో కొన్నేళ్లుగా ఓ కుటుంబం కిరాయికి ఉంటున్నది. ఎప్పుడూ సక్రమంగానే అద్దె కట్టే ఆ కుటుంబం ఆర్థిక సమస్యల కారణంగా గత నెల ఇంటి అద్దె చెల్లించలేదు.దీంతో ఇంటి అద్దె ఇవ్వాలంటూ ఇంటి యజమాని అడగడం మ్నొదలుపెట్టాడు.ప్రస్తుతం చేతిలో నగదు లేదని,మరికొన్ని రోజుల్లో చెల్లిస్తామని చెప్పినప్పటికీ పట్టించుకోని.. ఇంటి యజమాని ఆ ఇంటికి విద్యుత్ సరఫరా నిలిపివేశాడు.కిరాయి కడితేనే విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తానని అతడు చెప్పడంతో..వారిమధ్య వాగ్వాదం జరిగింది.అది కాస్త ఘర్షణకు దారి తీసింది.రెచ్చిపోయిన యజమాని అద్దెకు ఉంటున్న కుటుంబంపై కత్తితో దాడిచేశాడు.విచక్షణారహితంగా యువతి తల,చేతిపై పొడిచి తీవ్రంగా గాయపరిచాడు.దీంతో బాధితురాలిని స్థానికులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక దవాఖానకు తరలించారు.అనంతరం అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సర్వేలో పాల్గొన్న మండల స్పెషల్ ఆఫీసర్ గోవింద్





**నిజాంపేట,నవంబర్11(సూర్యరేఖ)** మండల కేంద్రంలో సోమవారం కుల గణన కుటుంబ సమగ్ర సర్వేకొనసాగుతుంది.ఈ సర్వే కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గోవింద్ ఇంటింటికి సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా కుటుంబ సభ్యుల వివరాలు సేకరించడం జరుగుతుందని. పగడ్బందీగా సర్వే కొనసాగుతుందన్నారు.ఈ సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తప్పకుండా అధికారులకు ఆధార్ కార్డు,రేషన్ కార్డ్ పట్టా పాసుబుక్, వివరాలను తెలపాలన్నారు. అదేవిధంగా కుటుంబ సభ్యుల వివరాలు సేకరించేటప్పుడు తప్పిదలు జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో రాజిరెడ్డి,ఎంపీఓ ప్రవీణ్, కార్యదర్శి నర్సింలు,రాము చంద్రహాస్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## నాలాపై అక్రమంగా నిర్మించిన బార్ అండ్ రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవాలి

**ఇంచార్జ్ కమిషనర్ ను కోరిన ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య**



**రామగుండం/పెద్దపల్లి,నవంబర్11(సూర్యరేఖ)** రామగుండం కార్పొరేషన్ పరిధిలో అక్రమంగా ప్రధాన నాలాను కుదించి దానిపై అక్రమంగా భవన నిర్మాణాన్ని చేపట్టిన సాయిలీల బార్ అండ్ రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవడంతో పాటు ఆ నిర్మాణాన్ని తొలగించాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్ చేశారు. ఈ మేరకు రామగుండం నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎఫ్ సిఐ,ప్రజల అవసరాల రీత్యా వ్యర్థాలను వదలడానికి పారిశ్రామిక ప్రాంతంలో ప్రవహిస్తున్న ప్రధాన నాలా 30 నుంచి 40 ఫీట్ల వెడల్పు ఉండేదని,అయితే ఈ ప్రధాన నాలను సాయిలీల బార్ అండ్ రెస్టారెంట్ నిర్మించడానికి ఐదు నుంచి 10 ఫీట్లకు కుదించి ఎలాంటి సెట్ బాక్ వదలకుండా సాయి లీల బార్ అండ్ రెస్టారెంట్ వారు భవనాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు.అక్రమ నిర్మాణం చేసిన యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆసాల నవీన్,సాదుల శివ,రాణవేణి సుధీర్ లు ఉన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియం చేసుకోవాలి..

**మండల తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు**



**నిజాంపేట,నవంబర్11(సూర్యరేఖ)** దళాలను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నిజాంపేట మండల తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధములు అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో సోమవారం సొసైటీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియం చేసుకోవాలని దళారుల నమ్మి మోసపోవద్దన్నారు.కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు.కొనుగోలు కేంద్రాల నిర్వ హకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల మాలాధారణ..



**నిజాంపేట,నవంబర్11(సూర్యరేఖ)**మండల కేంద్రంలో సోమవారం 29 మంది అయ్యప్ప స్వాములు అయ్యప్ప మాలాధారణ ధరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి మండల దీక్ష 41 రోజులపాటు ఉపవాస దీక్ష అయ్యప్ప స్వామికి అభిషేకాలు ధూప దీప నైవేద్యాలతో భజన సంకీర్తనలతో స్వామివారి కృపకు పాత్రులవుతామని తెలిపారు.41 రోజులు మాలను ధరించి 41 రోజులు కటోర ఉపవాస దీక్షలు చేసి ఇరుముడి కట్టుకొని స్వామివారి చెంతకు బయలుదేరుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు రెడ్డి,శెట్టి రవీందర్,బాలయ్య, నాయిని వెంకటేశం,రంజిత్ గౌడ్,యాదగౌడ్,నవీన్ రెడ్డి,ధనంజయ,బజార్ నరేష్,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, నంద్యాల బాల్రెడ్డి,బన్నీ ప్రణయ్ రెడ్డి,ప్రణయ్ గౌడ్, రఘు,నర్సింలు,శ్రీనివాసరెడ్డి,అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి మొబైల్ ఫోను అప్పగింత..




**నిజాంపేట,నవంబర్11(సూర్యరేఖ)**మండల పరిధిలోని నగరం తండా గ్రామానికి చెందిన కేతావత్ నరేష్ 3 నెలల క్రితం తన ఇంటి నుండి నిజాంపేటకి బైక్ పై వెళ్తుండగా మార్గ మధ్యలో మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు.అతను వెంటనే నిజాంపేట పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేసుకోగా సీఈఐఆర్ వెబ్సైట్ ద్వారా ట్రాప్ చేసి సోమవారం బాధితుడుకి తన ఫోన్ అందించడం జరిగిందని ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## విద్యతోనే పేదరికం అంతం

**- మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో పెద్దపల్లి అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి,నవంబర్11(సూర్యరేఖ)** విద్యతోనే పేదరికం అంతమవుతుందని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని అన్నారు.స్వాతంత్రం వచ్చిన తరువాత నెహ్రూ నాయకత్వంలోని కేబినేట్ లో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని ఆయన గుర్తు చేశారు. ఈ మేరకు ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నారని అన్నారు.హిందీ,అరబిక్,బెంగాలీ,ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని,11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని,దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు.వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని,ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి 'ప్రజావాణి'..







**ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తాం..**

**ప్రజావాణికి మూడు ఫిర్యాదులు..**

**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్**

**రాజేంద్రనగర్,నవంబర్11** సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్రప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నదని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ అన్నారు.సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల బృందంతో కలిసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ ఫిర్యాదులు స్వీకరించారు.ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగం నుండి రెండు దరఖాస్తులు,టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించినవి ఒక ఫిర్యాదు స్వీకరించారు.వివిధ సమస్యలపై ప్రజలు పెట్టుకున్న అర్జీలను వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా డిసి కె.రవికుమార్ మాట్లాడుతూ...ప్రజావాణిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రజలు అందుకునే విధంగా అధికారులు పర్యవేక్షించాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో నేరుగా వచ్చి ఫిర్యాదు చేస్తే సత్వరమే పరిష్కరిస్తామని డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ప్రజలకు భరోసా కల్పించారు. ప్రజావాణిలో దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో అధికారులతో పర్యటించి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. అర్హులైన ప్రతీ పథకానికి ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో సర్కిల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# స్పష్టంగా నమోదు చేయాలి









**సర్వే షీట్ ప్రకారం పూర్తి సమాచారం తీసుకోవాలి..**

**దక్షిణ మండలం జోనల్ కమిషనర్ వెంకన్న**

**రాజేంద్రనగర్,నవంబర్11** సర్వే పకడ్బందీగా చేపట్టాలని దక్షిణ మండలం జోనల్ కమిషనర్ వెంకన్న పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని సన్‌రైజ్ కాలనీలో సర్వే ప్రక్రియను సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ తో కలిసి పరిశీలించారు.ఫార్మాట్‌లో పేర్కొన్న అంశాలను పూర్తిగా కుటుంబ సభ్యుల నుంచి సేకరించాలని,ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే పూర్తి చేయాలన్నారు.నిర్ణీత గడువులోగా సర్వే పూర్తిచేయాల్సిన అవసరమున్నదని చెప్పారు.సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా ఇంటి సభ్యులను కోరారు.సర్వే లక్ష్యాన్ని నెరవేర్చే బాధ్యత ఎన్యూమరేటర్లపై ఉంటుందన్నారు.ఫారంలో ఇచ్చిన ప్రతి అంశాన్ని ప్రజల వద్ద నుంచి సేకరించాలని సూచించారు. రోజువారీగా పూర్తిచేసిన సర్వే వివరాలను సాయంత్రం 6 గంటల్లోగా అందజేయాలన్నారు. తప్పుల్లేకుండా చూడాల్సిన బాధ్యత నోడల్ అధికారులపై ఉంటుందన్నారు.సర్వేపై ప్రజల్లో అపోహలుంటే తొలగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.సమగ్ర సర్వేలో పక్కా సమాచారం సేకరించాలని సిబ్బందికి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడానికి దోహద పడుతుందన్నారు. సర్వేకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఎటువంటి పొరపాట్లు జరగకుండా వివరాలు నమోదు చేయాలని ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లను ఆదేశించారు.

# 28 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్








**రామగుండం/పెద్దపల్లి,నవంబర్11(సూర్యరేఖ):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 28 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న పోలీసు సిబ్బందికి రామగుండ పోలీసు కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. 1996 బ్యాచ్ లో ఎంపికైన ఏఆర్ ఏసీపీ ప్రతాప్,టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి,ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు,పీసీఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్ లు సోమవారంతో 28 సంవత్సరాల పోలీస్ సర్వీస్ పూర్తయిన సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కమిషనర్ అధికారులతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..ప్రజలలో పోలీసు శాఖ పట్ల నమ్మకాన్ని,గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని,కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని,ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విధులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు,ఏఆర్ ఏసీపీ ప్రతాప్,టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి,ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు,పీసీఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్ లు పాల్గొన్నారు.

## జిల్లా స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధి లయన్ వి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పేద కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేత




**బెల్లంపల్లి,నవంబర్11(సూర్య రేఖ)** పేదలకు తన వంతుగా సహాయం అందిస్తానని లయన్ మధుసూదన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం మల్కపల్లి గ్రామానికి చెందిన ఆదివాసి తెగకు చెందిన విజయ్ పేదింటి కుటుంబానికి లయన్ మధుసూదన్ రెడ్డి చేయూత అందించారు. విజయ్ బీఎస్సీ చదువుతున్న సమయంలో పాఠశాల బిల్డింగ్ పైన నిద్రిస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి వెన్నెముకకు గాయమైంది.గాంధీ ఆస్పత్రిలో శాస్త్ర చికిత్స నిర్వహించినప్పటికీ సరైన పద్ధతిలో శాస్త్ర చికిత్స,వైద్యము అందక చేయి నుంచి కాలు వరకు స్పర్శ కోల్పోయి విజయ్ మంచానికే పరిమితమై రోజువారి భోజనానికి కూడా ఇబ్బంది పడుతున్నట్లు లయన్ మధుసూదన్ రెడ్డికి తెలిసింది.దీంతో మానవతా దృక్పథంతో స్పందించి సోమవారం రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను వారి తల్లిదండ్రులకు ఆఫీస్ ప్రాంగణంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మంచిర్యాల అధ్యక్షులు లయన్ బాలమోహన్,సీనియర్ లయన్స్ మెంబర్స్ లయన్ కొత్త సురేందర్,లయన్ ఎస్ నాగేందర్,లయన్ రామాంజ నేయులు,లయన్ సర్పంచ్ వేముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్యను సన్మానించిన రాయికోడ్ మండల ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది



**అందోల్,నవంబర్11(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను నాగ్వర్ గొల్ల అంజయ్య ను ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్యను సన్మానించిన వారిలో ఎంపీడీవో షరీఫ్,స్పెషల్ ఆఫీసర్ జగదీష్, సూపరిండెంట్ నరసింహారెడ్డి,ఎంపీఓ అంజలీదేవి,ఏవో సారిక,సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ,సీనియర్ కంప్యూటర్ ఆపరేటర్లు జహీర్,అనిల్,సంజీవ్ జోషి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**బెల్లంపల్లి, నవంబర్ 11 సూర్య రేఖ** ఏటా జాతీయ స్థాయిలో నిర్వహించే విద్యా దినోత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విధంగా మైనార్టీ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టినట్లు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ వెల్లడించారు.బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ.. అబుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.స్వతంత్ర భారతదేశ అభివృద్ధికి తొలి అడుగులు వేయించిన ఘనత అబుల్ కలాం ఆజాద్ కు దక్కుతుందని తెలిపారు.ఇలాంటి మహనీయుల స్ఫూర్తిగా ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్,వైస్ ప్రిన్సిపాల్,మేడ తిరుపతి,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ఎంఎ రేష్మ,గజెల్లి మోహన్,అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గొల్ల అంజయ్యను సన్మానించిన మండల మైనారిటీ యువ నాయకుడు మక్షూద్ మియా



**అందోల్,నవంబర్11(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడు మండలం నాగ్వర్ గ్రామానికి చెందిన గొల్ల అంజయ్యకి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా నాగ్వర్ గ్రామంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో మైనార్టీ రాయికోడ్ మండలం యువనాయకుడు మక్షూద్ మియా ఘనంగా సన్మానించడం జరిగింది.అలాగే నాగ్వర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలం మైనార్టీ యువ నాయకుడు మక్సుద్ మియా ఇటికేపల్లి తాజా మాజీ ఎంపీటీసీ పందరికి గ్రామస్తులు సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇటికేపల్లి మాజీ తాజా మాజీ ఎంపీటీసీ పందరి తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు.. మహిళలకు అండగా మేమున్నాం.....!

**- షీ టీం అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**



**రామగుండం/పెద్దపల్లి,నవంబర్11(సూర్యరేఖ)** మహిళలు,విద్యార్థినులకు ఎలాంటి భయపడవద్దని,ధైర్యంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ భరోసా ఇచ్చారు.సోమవారం రామగుండం కమీషనరేట్ పోలీసు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ వారితో రామగుండం పోలీస్ కమీషనరేట్ షీ టీ-మ్ విభాగానికి జారీ చేయబడిన టీ-జింగ్,ర్యాగింగ్,వర్క్ ప్లేస్ హరస్మెంట్,సోషల్ మీడియా హరస్మెంట్,తల్లితండ్రులు పిల్లలపై దృష్టి అవగాహన సంబంధించిన పోస్టర్లను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఇతర అధికారులు,షీ టీ-మ్ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..ఎవరైనా మహిళలను ఫేస్‌బుక్,ఇన్‌స్టాగ్రామ్,వాట్సాప్,స్నాప్ చాట్,టెలిగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులకు,లైంగిక వేధింపులకు గురిచేసినా,బ్లాక్ మెయిల్ చేసినా,పని చేస్తున్న ప్రదేశంలో ఎవరైనా వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించినా వెంటనే షీటిమ్స్ వారిని సంప్రదించాలని సూచించారు. పని చేసే ప్రదేశాలలో స్వేచ్ఛగా,సురక్షితంగా పనిచేయడం ఒక మహిళ హక్కు అన్నారు.పిల్లల విద్యార్థినిల యువతుల, మహిళల రక్షణ ప్రధాన లక్ష్యం అని మీరు ఎవరివలనైనా ఇబ్బందికి గురైతే భయపడవద్దని,ధైర్యంగా ఉండాలన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే డయల్ 100,స్థానిక పోలీస్ అధికారులను,రామగుండం పోలీస్ కమీషనరేట్ షీ టీమ్స్ వాట్సాప్ 6303923700, ఫేస్‌బుక్,షీ టీమ్ రామగుండం ట్విట్టర్,షీటీమ్ ఆర్ఎండీ ఇన్‌స్టాగ్రామ్‌ల ద్వారా సంప్రదించాలన్నారు.మహిళల రక్షణ కోసమే మేమున్నామని అభయమిచ్చారు.అలాగే తల్లిదండ్రులు రోజు కాసేపు పిల్లలతో మాట్లాడాలని, సరదాగా సమయం కేటాయించాలని, సమాజంలోని మంచి చెడుల గురించి అర్థమయ్యేలా వారికి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్‌ల గురించి పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు,మంచిర్యాల జోన్ సిటీ ఇన్‌చార్జి ఎస్సై హైమ,పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధి షీ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరాంఘర్‌లో భారీ అగ్నిప్రమాదం





**రాజేంద్రనగర్,నవంబర్11** నగర శివారు బెంగళూరు జాతీయ రహదారి ఆనుకొని ఆరాంఘర్ చౌరస్తాలో సోమవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది.మహీంద్రా షోరూమ్ వెనుక ప్రాంతంలో ఉన్న ఓ కట్టె చెక్కల గోడౌన్‌లో మంటలు చెలరేగాయి.దీంతో ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు,అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నారు.మంటలను అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించింది. రెండు ఫైర్ ఇంజన్లు,ఒక ట్యాంకర్ ద్వారా మంటలను ఆర్పేశాయి.షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఇలాంటి ప్రాణాష్టం జరగలేదు.ఆస్తి నష్టం ఎంత సంభవించిందని తెలియాల్సి ఉంది.

**అత్తాపూర్ లో...**

అత్తాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఎంఎం పహాడీలోనూ అగ్నికీలలు ఎగిసిపడ్డాయి.ఎంఎం పహాడీలోని స్క్రాప్ గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.మంటలను గమనించిన స్థానికులు అక్కడి నుంచి పరుగులు తీశారు.2 ఫైరింజన్ల సాయంతో మంటలను అదుపు చేశారు.ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# విమర్శలతో సమయాన్ని వృధా చేయకండి అభివృద్ధిపై దృష్టి పెట్టండి

**మెదక్ జిల్లా మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్**



**శివంపేట్,నవంబర్11(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిపై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని,ఆరు గ్యారంటీలను అమలు కొరకు ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని మెదక్ జిల్లా మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఆదివారం నర్సాపూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ స్థానిక నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేయడానికి తీవ్రంగా ఖండించారు.బీఆర్ఎస్ పార్టీ హయాంలో రైతులకు సబ్బండ వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి 11 నెలల పాలనలో రైతులు అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,కాని కాంగ్రెస్ నాయకులు సిగ్గు లేకుండా ఎదురు దాడికి దిగుతున్నారని విమర్శించారు. శనివారం కొల్చారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రైతు దీక్షకు రైతుల నుండి విశేష ఆదరణ లభించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు భీంబేలు తిప్పుతున్నారని ఆయన విమర్శించారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిని విమర్శించడం మానుకోవాలని హితవుపలికారు. నర్సాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం అవడం కాంగ్రెస్ పార్టీకి మింగుడు పోవడం లేదని తెలిపారు. విమర్శలు మానుకొని నర్సాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడంలో పార్టీలకతీతంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి సహకరించాలని కోరారు.లేకుంటే ప్రజల చేతుల్లో పరాభవం తప్పదని మన్సూర్ తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగించుకోవాలి

**నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి**



**కొల్చారం,నవంబర్11(సూర్య రేఖ)** రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తరలించి ధాన్యాన్ని ఆరబెట్టి, తేమ శాతం వచ్చేలా, కొనుగోలు కేంద్రాలకు రైతులు సహకరించాలని నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి అన్నారు.మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి,రాంపూర్ కొనుగోలు కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏ సమస్య రాకుండా నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి,కొల్చారం తహశీల్దార్ తో కలిసి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి మాట్లాడుతూ..దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తరలించి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని చేసుకోవాలని నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్చారం తహశీల్దార్ గఫర్ మియా,ఆర్ఐ ప్రభాకర్,సీఈఓ శివకుమార్, సీసీ సబిత,యాదగిరి,సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకేషనల్ ఓపెన్ టెన్త్ పరీక్షల ఫీజు చెల్లింపుకు నవంబర్ 18 వరకు గడువు

**పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**



**పెద్దపల్లి,నవంబర్11(సూర్యరేఖ)** ఒకేషనల్ ఓపెన్ టెన్త్ పరీక్షల ఫీజు చెల్లింపుకు ఫీజు చెల్లించాలనుకునే వారికి పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శుభవార్త తెలిపారు.నవంబర్ 18 లోపు ఒకేషనల్ ఓపెన్ టెన్త్ పరీక్షలకు ఫీజు చెల్లించాలని ఆమె సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డైరెక్టర్ పరీక్షల విభాగం తెలంగాణ నోటిఫికేషన్ ప్రకారం టెన్త్,ఒకేషనల్, ఓపెన్ ఎస్ఎస్సీ 2025 పరీక్షలు రాసే విద్యార్థులు నవంబర్ 18లోగా ఫీజు చెల్లించాలని,50 రూపాయల ఫైన్ తో డిసెంబర్ 2వరకు,రూ.200 ఫైన్ తో డిసెంబర్ 12 వరకు,రూ.500 లేట్ ఫీజ్ తో డిసెంబర్ 21 వరకు ఫీజు చెల్లించవచ్చని తెలిపారు.పరీక్ష ఫీజు దరఖాస్తుల వివరాలు సంబంధిత స్కూల్ ప్రధానోపాధ్యాయుల వద్ద లభిస్తాయని,రెగ్యులర్ విద్యార్థులు రూ.125, మూడు సబ్జెక్టులు రాసే విద్యార్థులు 110 రూపాయలు,మూడు కన్నా ఎక్కువ సబ్జెక్ట్ లు రాసేవారు రూ.125 ఫీజు చెల్లించాలని,ఇవి కాకుండా అదనంగా ఫీజులు విద్యార్థుల నుంచి వసూలు చేయరాదని,అలా వసూలు చేసిన పాఠశాలలపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వైకుంఠ రథమును ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్



**రామాయంపేట,నవంబర్11(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ ప్రజల అవసరాల నిమిత్తం మున్సిపల్ పాలకవర్గం రామాయంపేట పట్టణానికి నూతనంగా వైకుంఠ రథం తెప్పించి అందుబాటులో ఉంచారు.మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ పాలకవర్గంతో కలిసి వైకుంఠ రథానికి సోమవారం లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ...రామాయంపేట మున్సిపాలిటీ నుండి వైకుంఠ రథం ఉచితంగా ప్రజా రవాణాకు పంపిణీ కలదని అయన తెలిపారు.ఒకవేళ ఒకే రోజు ఇద్దరు మరణించిన సందర్భంలో మొదట మున్సిపల్ కు సమాచారం ఇచ్చి తీసుకున్న వారికి పంపియబడునని అయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ ప్రజలు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను అయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, యాదగిరి.మున్సిపల్ కౌన్సిలర్లు గజవాడ నాగరాజు,చింతల రాధా,భవాని యాదగిరి,సుందర్ సింగ్,శోభ కొండల్ రెడ్డి,దేమే యాదగిరి,మల్యాల కవిత కిషన్,కో-ఆప్షన్ మెంబర్స్,మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్,మున్సిపల్ మేనేజర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మజీద్ కు స్థలం కేటాయించాలని కలెక్టర్ కు వినతిపత్రం..



**పెద్దపల్లి,నవంబర్11(సూర్యరేఖ)** పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని చందపల్లి వద్ద గల ఇందిరమ్మ కాలనీ,డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రాంతంలో ముస్లింలకు ప్రార్థన స్థలం మజీద్ లేక చాల కాలంగ ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.మజీద్ కోరకు స్థలం కేటాయించాలని సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు తెలంగాణ రాష్ట్ర ముస్లిం సంక్షేమ సంఘం నాయకులు వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ మోబిన్,అబ్దుల్ మన్నన్,సయ్యద్ సలావుద్దీన్,ఎండి అజ్మత్,వసీం రాజా,నజ్జులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలి





**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,నవంబర్11(సూర్యరేఖ)** ప్రజావాణిలో వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ సమర్పించిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్ లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించాలని వీటిలో రెవిన్యూ (16),ఇతర దరఖాస్తులు (19) మొత్తం (35) స్వీకరించామని అన్నారు. పెద్దపల్లి పట్టణం తెనుగువాడ ప్రాంతానికి చెందిన ఈర్ల రమ తనకు ఈర్ల సాగర్ కు వివాహం జరిగిందని,తనకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, కొడుకు కావాలని భర్త,అత్త నిత్యం వేధించేవారని,తనను కాపాడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ సఖీ కేంద్రం ద్వారా పరిష్కారించాలని కలెక్టర్ సూచించారు.మంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందిన సురేష్ వారధి సొసైటీ ద్వారా ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కు రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని విఠల్ నగర్ కు చెందిన వీరారెడ్డి తనకు కంటి చూపు లేదని,సదరం క్యాంప్ నుంచి 100శాతం కంటి చూపు లేనట్లు సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మంథని మండలం నగరంపల్లి గ్రామానికి చెందిన సుంకరి హరీష్ రెడ్డి మంథని పరిధిలోని డి 83 కెనాల్ క్రింద గల ఎల్8 నుంచి వెళ్లే కాలువను పూర్తిగా కబ్జా చేయడం జరిగిందని,దీని వల్ల 500 మంది రైతులకు అన్యాయం జరుగుతుందని,దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈఈ నీటిపారుదల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవస్థలు,కష్టాలపై స్పందించని నాయకులు

**పేట మండలంలో పట్టణంలో సమస్యల కుప్పలు**
**అధినాయకునికి సమాచారం ఇవ్వని కాంగ్రెస్ లీడర్ లు**
**ఎమ్మెల్యే గా హామీలు ఇచ్చి ఆచరించమన్న ఏమాత్రం ముందుకెళ్ళని నాయకులు**
**స్థానిక నాయకుల స్తబ్దతతో అధినాయకునికి అప్రతిష్ఠ**
**ఏదైనా ప్రజలకు చేయడానికి సిద్ధంగా ఉన్న ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వని బడా నాయకులు**
**స్థానిక అధికార నాయకులు ప్రజల్లోకి వెళితే ప్రతిపక్షం పని కతం**



**రామాయంపేట,నవంబర్10(సూర్య రేఖ)** గుడిలోని దైవం కనుకరించిన గుడి పూజారి కైవర్యాలు నివేదించనట్టు రామాయంపేట మండల స్థానిక అధికార నాయకుల వైనం అలా ఉందని కార్యకర్తలు ప్రజలు అంటున్నారు. మండలంలోని పట్టణ సమస్యలు తీవ్రంగా ఉన్న అధికారానికి ఓట్ల కోసం ప్రజల వద్దకు వెళ్లి స్థానికంగా సమస్యలపై మేము నిలబడతామని మాట ఇచ్చిన స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎక్కడ కూడా సమస్యలు పరిష్కారాన్ని కానీ దానికి సంబంధిత అధికారుల వద్దకు గాని అధినాయకుని దృష్టికి అందించడం లేదని లబ్ధిదారులు, ప్రజలు వాపోతున్నారు. డబుల్ బెడ్ రూంలో సమస్యలు అనేకమంది ఇల్లు లేని పేదలు,అద్దెలు కట్టుకుంటూ మాకు డబుల్ బెడ్ రూములు వాటికి సంబంధించిన దరఖాస్తులు తీసుకొని సహకరించాలని బహిరంగంగా వేడుకుంటున్నా ఏ నాయకుడు కానీ వారికి మనోధైర్యాన్ని భరోసాను అందించలేకపోవడం పట్ల ప్రజలకు ప్రభుత్వం పట్ల కూడా అపోహలు ఏర్పడుతున్నాయని పరిశీలకులు అంటున్నారు. ప్రభుత్వానికి నాయకులు,కార్యకర్తలు వారసులుగా వారధిగా పని చేయవలసిన పరిస్థితి ఎక్కడైనా కనిపిస్తుంది. గత ప్రభుత్వంలో నాయకులు కూడా ప్రజల సమస్యకు మేమున్నామని ముందుకు వచ్చేవారని ప్రజలు అంటున్నారు.రామాయంపేట పట్టణ మండలం ప్రస్తుతం కాంగ్రెస్ బడా నాయకులకు నిలయంగా ఉన్న పార్టీ కార్యక్రమాలను ఆడంబరంగా నిర్వహించి అధినాయకుని దృష్టిలో సొంత కలలను పండించుకోవాలనే ధ్యాస తప్పితే అధినాయకుని పేరు, పార్టీ ప్రభుత్వం పేరు నిలబెట్టాలన్న కాంక్ష ఏ నాయకుల్లో కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు.డబుల్ బెడ్ రూమ్ కు బదులుగా ప్రభుత్వం సొంత ప్లాట్లలో ఇల్లుకు కావలసిన దరఖాస్తులు పెట్టుకోవాలని ఇల్లు లేని వారికి ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యే వరకు తెలియచేశారు. దానికోసమై లబ్ధిదారులు వెతుకులాడుతున్న వారికి మార్గం చూపే నాయకుడు లేకపోవడం విచారకరం. రైతుల ధాన్యం తడుస్తున్న కొనేవారు ఐకేపీ సెంటర్లు ఆలస్యం అవుతున్నా,సమస్యలు రైతుల వద్దకు వెళ్లి కనీసం భరోసా ఇచ్చిన కాంగ్రెస్ నాయకుడు కనిపించలేదని రైతులు అంటున్నారు.మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి రైతుల వద్దకు వచ్చి ప్రభుత్వాన్ని గట్టిగా అడిగి ప్రశ్నించే ఎమ్మెల్యేను కూడా ప్రశ్నించడానికి కారణం స్థానిక నాయకుల అసమర్థత రైతులకు భరోసా ఇచ్చి ప్రభుత్వంపై నమ్మకం కలిగించడంలో విఫలమయ్యారని రైతులు అంటున్నారు. సమగ్ర సర్వేపై ప్రజలకు ప్రభుత్వానికి మధ్య, పార్టీ అధికార నాయకులు వారధిగా పని చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని చేయడం కూడా లేదని విమర్శలు వస్తున్న సమాధానమిచ్చే సత్తా స్థానిక నాయకులకు లేకపోవడం కనిపిస్తుందని పరిశీలకులు అంటున్నారు.


# ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎన్.ఎం.ఆర్,బీజిఆర్ యువసేన అధ్యక్షులు

**శివంపేట్,నవంబర్11(సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట్ మండల్ పిల్లుట్ల గ్రామానికి చెందిన గుర్రాల యాదయ్య కుమారుడు గుర్రాల స్వామి,కొత్తపల్లి నాగరాజు వాళ్ల తండ్రి కొత్తపల్లి నర్సింలు మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పటన్ చెరువు చిట్కుల్ గ్రామం నీలం మధు ముదిరాజ్ ఆదేశాల మేరకు పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి గంగాధర్ ఈ రెండు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అంద జేయడం జరిగింది.అలాగే వారి కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న మాతోని సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జనుముల, నెల్లూరు ముదిరాజ్,మాజీ ఎంపిటిసి గొల్ల నాగయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య,ముప్పిడి సత్తయ్య,బుర్ర రామ గౌడ్,గుర్రాల బాలేష్,పిల్లి చంద్రయ్య గుర్రాల గణేష్,బబ్బురి రాములు యాదవ్, బబ్బిరి మల్లేశం యాదవ్, మంగళపర్తి అంజయ్య యాదవ్,గాండ్ల కిష్టయ్య, అందే హనుమంతు,గుర్రాల పెద్ద బాలేష్,గుర్రాల శివయ్య,గుర్రాల మల్లేష్,గుర్రాల శంకర్, కానుకుంట నర్సింలు పాల్గొన్నారు.





## సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ను సన్మానించిన జంగి మాజీ సర్పంచ్ నవీన్ ముదిరాజ్



**అందోల్,నవంబర్11(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడు మండలం నాగువా గ్రామానికి చెందిన గొల్ల అంజయ్యని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్గా నియతులయ్యారు. ఈ సందర్భంగా నాగ్వర్ గ్రామంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో జంగి కె గ్రామ మాజీ సర్పంచ్ నవీన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జంగి యువ నాయకులు దత్తు.దశరథ్ పాల్గొని ఘనంగా ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఏఈ సాయిరాం రెడ్డి బదిలీ

**ఘనంగా సన్మానించిన సిబ్బంది**



**రామాయంపేట,నవంబర్11(సూర్య రేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో ఇంజనీరింగ్ ఏఈగా బాధ్యతలు చేపట్టి నిన్నటి వరకు విజయవంతంగా విధులు నిర్వర్తించి బదిలీ పై వెళ్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ సాయిరాం రెడ్డి బదిలీపై వెళ్లారు.నూతనంగా వచ్చిన ఏఈ మహేష్ కు మున్సిపల్ పాలకవర్గం సభ్యులు ఘన స్వాగతం పలికారు. మున్సిపల్ పాలకవర్గం అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్ వైస్ చైర్మన్ పుట్టి విజయ లక్ష్మి,యాదగిరి,మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు గజవాడ నాగరాజు,సుందర్ సింగ్,శోభ కొండల్ రెడ్డి,మల్యాల కవిత కిషన్, దీమే యాదగిరి,బోర్ర అనిల్,కోఆప్షన్ మెంబర్స్ బాలు,ఎస్.కె హైమద్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

**- ఏలేటి రాజశేఖర్ రెడ్డి**



**రామాయంపేట,నవంబర్11(సూర్య రేఖ)** రక్తదానం ఆపద సమయంలో నలుగురికి ప్రాణదానమని ప్రతి 18 సంవత్సరములు దాటిన 45 కేజీల బరువున్న ప్రతి ఒక్కరు కూడా ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని మెదక్ జిల్లా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ మెదక్ వారి ఆధ్వర్యంలో మెదక్ కోర్టు ప్రాంగణంలో జరిగిన రక్తదాన శిబిరంలో 54 వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని అయన పేర్కొన్నారు.ఆపద సమయంలో రక్తము అందక ప్రతి రోజు ఎంతో మంది మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు.యువత తమ రక్త దానమును విధిగా భావించి ముందుకు వచ్చి ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ కార్యదర్శి లయన్ టి.సుభాష్ చంద్రబోస్,మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు లయన్ వి.దామోదర్ రావు,వి.సతీష్ రావు,నవాజ్,జలాలుద్దీన్,రక్తదాతలకు సేవలందించి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

**పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**




**ఇబ్రహీంపట్నం,నవంబర్11(సూర్య రేఖ)** మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను పురస్కరించుకుని సోమవారం ఇబ్రహీంపట్నం,తుర్కయంజాల్ మైనారిటీ సంక్షేమ దినోత్సవం,జాతీయ విద్యా దినోత్సవాలను తుర్కయంజాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,ప్రిన్సిపాల్ వజ్రమ్మ,విద్యార్థిని తల్లిదండ్రులతో కలిసి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ...భారతరత్న పురస్కార గ్రహిత, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ అని, విద్యావ్యవస్థలో ఆయన చేసిన విప్లత్మకమైన మార్పులను కొనియాడారు.క్రమశిక్షణ,ఆలోచనతో యువత ముందుకు వెళ్లాలని ఆకాక్షించారు.విద్య ద్వారానే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఆజాద్ మైనార్టీల అభ్యున్నతికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా పలు పోటీలో పాల్గొన్ని గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తుర్కయం జాల్ కౌన్సిలర్లు విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం దళారుల పాలు





**- రాంపూర్ లో దయనీయంగా వరి ధాన్యం**
**- పట్టించుకోని పౌరసరఫరాల అధికారులు**

**కొల్చారం,నవంబర్11(సూర్య రేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో చాట్ల తవుడు పోసి కుక్కలకు కొట్లాట పెట్టిన చందంగా అధికారుల తీరు ఉంది.మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు దయనీయంగా మారింది.రాంపూర్ గ్రామంలో మొదటగా పౌరసరఫరాల శాఖ అధికారులు సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించి సిబ్బందికి ట్యాబ్లు,ట్రక్ షీట్లు ఇతర సామాగ్రి అందజేశారు.కొంత మంది రైతులు,రాజకీయ నాయకులు సహకార సంఘం సిబ్బంది అవినీతి అక్రమాలపై ఫిర్యాదు చేయడంతో గ్రామంలో ఐకేపీ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నాలుగు రోజుల క్రితం ఐకేపీ ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మూడు రోజుల క్రితం ఐకెపి గ్రామైఖ్య సంఘం సభ్యులు గ్రామానికి చెందిన రైతుల వద్ద ధాన్యం తూకం వేశారు. కాగా సోమవారం సహకార సంఘం ఆధ్వర్యంలో మరో కాంట ఏర్పాటు చేసి దాన్యం తూకం వేసి వెంటనే మిల్లుకు తరలించేలా లారీని తెప్పించి ధాన్యం లోడ్ చేశారు. ధాన్యం లోడ్ చేయడంతో మహిళా సమాఖ్య సభ్యులు లారీని అడ్డుకోవడంతో కొనుగోలు కేంద్రం వద్ద గందరగోలం పరిస్థితి నెలకొంది. సహకార శాఖ ఆధ్వర్యంలో రాంపూర్ సహకార సంఘానికి ట్రక్ సీట్లు, ట్యాబులు పంపిణీ జరిగినప్పటికీ, ఐకేపీ కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు ఇప్పటికీ ట్రక్ షీట్లు,ట్యాబులు సరఫరా కాకపోవడంతో రైతులు ఏ కేంద్రంలో ధాన్యం విక్రయించాలో తెలియక అయోమయంలో పడ్డారు.దీంతో చాలామంది రైతులు దళారులకు ధాన్యం విక్రయిస్తున్నారు.దళారులు అందిన కాడికి రైతులను దోచుకుంటున్నారు.దళారులు క్వింటాలుకు 1900 కు మించి ధర పెట్టడం లేదు.అయినా రైతులు రెండు సంఘాల మధ్య గొడవతో అయినా కాడికి అమ్ముకుంటున్నారు దీనంతటికీ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణమంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని రాంపూర్లో కొనుగోలు కేంద్రం సజావుగా నడిచేలా చర్యలు చేపట్టాలని గ్రామానికి చెందిన రైతులు కోరుతున్నారు.

# ఘనంగా ముదిరాజ్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు







**అందోల్,నవంబర్11(సూర్య రేఖ)** రాయికోడు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఇటికేపల్లి రాజు ముదిరాజ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్నతనం నుంచి ఎన్నో అష్ట కష్టాలు పడి ప్రతి ఒక్కరితో చిరునవ్వుతో తన బాధను కూడా చెప్పకుండా అంచె లంచలుగా కష్టాలను సైతం లెక్కచేయకుండా ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ తనకంటూ ఒక ప్రత్యేక పేరును సంపాదించుకున్నారని పలువురు వర్ణించారు. ముదిరాజుల ఐక్యత కోసం గ్రామ గ్రామాన ప్రచారాలు నిర్వహించి ఆర్థికంగా ఎన్నో కష్టాలు ఉన్నా ముదిరాజ్ బంధువులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గొప్ప వ్యక్తి ఇటికేపల్లి రాజు అని ముదిరాజ్ బంధువులు కొనియాడారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామ గ్రామాన ఉన్న ముదిరాజ్ బంధువులు,అశేష జన వాహిని మధ్య భారీ సంఖ్యలో ఇసుకేస్తే రాలనంత జనాల మధ్య అంగరంగ వైభవంగా కేక్ కట్ చేసి సీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముదిరాజ్ బంధువులు జన్మదిన వేడుక లకు ఇటికేపల్లి గ్రామంలో జరిగిన జన్మదిన వేడుకలకు హాజరై రాజు ముదిరాజును ఆ దేవుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషా లతో పిల్ల పాపలతో సంతోషంగా చూడాలని వారి కుటుంబానికి ఎల్లవేళలా ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని ప్రతి ఒక్కరు వేడుకున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగ్వార్ జహీర్ పటేల్, అనిల్,మాజీ ఎంపీటీసీ పాండరీ,ధనిశెట్టి పండరి,మాజీ సర్పంచ్ నవీన్, దన్నెట్టి సంగన్న.విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ లో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 136 వ జయంతి వేడుకలు





**టేక్మాల్,నవంబర్11(సూర్యరేఖ)** టేక్మాల్ మండల కేంద్రమైన టేక్మాల్ లో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 136 వ జయం తి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. టేక్మాల్ లో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 136 వ జయంతి వేడుకల సందర్భంగా జిల్లా మైనారిటీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి సలీమ్ మాట్లాడుతూ.. మౌలానా అబుల్ కలామ్ అజాద్ 1888 లో మక్కాలో జన్మించారని,భారత స్వాతంత్రోద్యమంలో కీలకపాత్ర పోషిం చారని తెలిపారు. కలామ్ హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, బెంగాలీ, పెర్షియన్ వంటి భాషలలో ప్రావీణ్యుడని, భారతదేశా నికి మొదటి విద్యాశాఖ మంత్రిగా 11 సంవత్సరాలు పాటు పని చేశారని ఆయన తెలిపారు. భారతదేశ కీర్తి ప్రతిష్టను ఇనుమ డింపజేసిన మహానుభావు డు, తత్వశాస్త్రాలను అధ్యయనం చేసిన గొప్ప దార్శనికుడు, బహుభాషా కోవిదుడు అని ఆయన చెప్పారు.ఎన్నో భాషలను అనర్గళంగా మాట్లాడగలిగిన దిట్ట అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ మజ్హర్, టేక్మాల్ మాజీ సర్పంచ్ పాపయ్య,ఆదర్శ యువజన సంఘం అధ్యక్షుడు వై.శేషు,జిల్లా బీఆర్ ఎస్ యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్, కాంగ్రెస్ నాయకులు ఎల్లయ్య, బాబా, దస్తగిరి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 14 న పెద్దపల్లి దిశ సమావేశం నిర్వహణ

**-జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆర్.రవీందర్**

**పెద్దపల్లి,నవంబర్11(సూర్యరేఖ)** పెద్దపల్లి జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు మానిట రింగ్ కమిటీ (దిశ) సమావేశం నిర్వహిస్తున్నామని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆర్.రవీందర్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..నవంబర్ 14న మధ్యాహ్నం రెండు గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమావేశం ఉంటుందనితెలిపారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చైర్మన్ గా జిల్లా అభివృద్ధి సమన్వయ మానిటరింగ్ కమిటీ సమావేశం నవంబర్ 14న జరుగుతుందని,ఇందులో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొంటారని,ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేయుచున్న పథకాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని దానికి సంబంధించిన సమాచారంతో సంబంధిత అధికారులు విధిగా ఈ సమావేశానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కామారెడ్డిలో కార్తీక శోభ



**కామారెడ్డి,నవంబర్11(సూర్య రేఖ)**కామారెడ్డి జిల్లాలో కార్తీక మాస రెండవ సోమవారాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా స్వామి వారికి జలాభిషేకం అర్చనలు పాలాభిషేకాలు చేశారు.మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ఆవరణలో కార్తీక మాస దీపాలు వెలిగించారు.దీంతో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కార్తీక శోభ సంతరించుకుంది. ఆలయాల్లో పండగ వాతావరణం నెలకొంది కామారెడ్డి నియోజకవర్గం బిక్నూర్ మండల కేంద్రంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయంలో ఉదయం నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని చండీ మంత్రాలయంలో పరివార సభ్యులు స్వామివారికి ప్రత్యేక అర్చనలు, పాలాభిషేకాలు చేసి కార్తీక మాస దీపాలు వెలిగించారు.కామారెడ్డి లోని విద్యానగర్ కాలనీలో శ్రీ విశ్వనాథేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని అర్చకులు స్వామివారికి అర్చనలు చేశారు.

## ప్రధాని మోదీ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలి



**కామారెడ్డి,నవంబర్11( సూర్య రేఖ)** ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి అన్నారు. కామారెడ్డి పట్టణ కార్యవర్గ సమావేశం సోమవారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుల భరత్ అధ్యక్షతన 34 వ వార్డు పరిధిలోగల ఆర్య సమాజ్ మందిరంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ గుంట లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడారు. 49 వ వార్డులలో పార్టీ సభ్యత్వ నమోదు చురుకుగా కొనసాగాలని రాబోయే ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా పోటీ చేయాలని అనుకునేవారు తప్పక 100 మందితో ప్రాథమిక సభ్యత్వ నమోదు చేయించి క్రియాశీల సభ్యులుగా కావాలని ఆయన అన్నారు.అన్ని వార్డుల్లో పార్టీ సభ్యత్వం కావాలని కామారెడ్డి పట్టణంలో 30 వేల సభ్యతాలు పూర్తి చేయాలని లక్ష్మారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకుల భరత్ పార్టీ నాయకులు విపుల్ జెన్, కాసర్ల రవీందర్,కాసర్ల రాజలింగం,భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లు అవధూత నరేందర్ తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొలి విద్యాశాఖ మంత్రి భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 136 వ జయంతి వేడుకలు



**తుర్కయంజాల్,నవంబర్11(సూర్య రేఖ)** మహమ్మద్ అబ్దుల్ కలాం ఆజాద్ చేసిన త్యాగాలను పోరాట పటిమని నవ సమాజానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ 22 వ వార్డు కమ్మగూడ పరిధిలో వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు దూదిమెట్ల వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీలో ఉత్సవాలలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,22 వ వార్డ్ కౌన్సిలర్ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ కోసికె ఐలయ్య, మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136 వ జయంతి వేడుకలు సోమవారం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహమ్మద్ అబ్దుల్ కలాం ఆజాద్ చేసిన త్యాగాలను పోరాట పటిమని నవ సమాజానికి తెలియజేసేలా సొసైటీ ఆధ్వర్యంలో ఈ తరహా కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి ధన్ రాజ్ గౌడ్,ప్రశాంత్,వివిధ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,వేముల శంకర్,బాయ్ ముత్క శ్రీనివాస్,నక్క శేఖర్ యాదవ్,హనుమంత్ గౌడ్,డాక్టర్ రాగ్యానాయక్,ఎం రాజు నాయక్,బోరో నాయక్,సురేష్ రెడ్డి,నల్లవెల్లి వెంకటేష్,సువర్ణ రాజు,నక్క పెద్దయ్య,భాస్కర్ రెడ్డి,నాగరాజు,ప్లంబర్ కృష్ణ,పల్లె రాజు,పల్లె యాదయ్య, హనుమ నాయక్,మైనారిటీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# అలియా భట్‌తో 'కల్కి' దర్శకుడి పాన్ ఇండియా ప్రాజెక్ట్!



యువ దర్శకుడు నాగ్ అశ్విన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. దిగ్గజ దర్శకుడు శేఖర్ కమ్ముల దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్‌ను ప్రారంభించి తొలి సినిమా ఎవడే సుబ్రమణ్యం సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. నాని హీరోగా వచ్చిన ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ కీలక పాత్రలో నటించాడు. ఈ చిత్రం అనంతరం కీర్తి సురేష్‌తో ఏకంగా మహానటి అంటూ సూపర్ హిట్ అందుకున్నాడు నాగ్. తర్వాత ప్రభాస్‌తో ఏకంగా కల్కి సినిమా తీసి బ్లాక్ బస్టర్ సాధించడమే కాకుండా రూ.1200 కోట్ల వసూళ్లను రాబట్టాడు. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రానున్న విషయం తెలిసిందే. ప్రభాస్ ప్రస్తుతం బిజీగా ఉండడం. కల్కి 2 పనులు ఇంకా కంప్లీట్ అవ్వకపోవడంతో వేరే ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించే పనిలో పడ్డాడు నాగ్ అశ్విన్. నాగ్ ప్రస్తుతం ఒక లేడి ఓరియెంటెడ్ పాన్ ఇండియా స్క్రిప్ట్‌ను రెడీ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో ఫిమేల్ లీడ్ రోల్‌లో బాలీవుడ్ నుంచి అలియా భట్‌ని నాగ్ తీసుకుబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే అలియా భట్ ఫిమేల్ లీడ్ రోల్‌లో చేసిన హైవే, గంగుబాయి కతియావాడి, డియర్ జిందగి, జిగ్రా, రాజీ చిత్రాలు హిట్ అవ్వడంతో అలియానే ఈ పాత్రకు సెట్ అవ్వుతుందని నాగ్ అశ్విన్ భావిస్తున్నట్లు సమాచారం. కాగా ఈ సినిమాను వైజయంతి మూవీస్ బ్యానర్‌తో పాటు బాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ నిర్మించబోతున్నట్లు టాక్.

# మరోసారి థియేటర్లలో ప్రభాస్ కల్కి 2898 ఏడీ

ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం కల్కి 2898 ఏడీ సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించాడు. ఈ మూవీని వైజయంతీ మూవీస్ తెరకెక్కించింది. ప్రపంచవ్యాప్తంగా జూన్ 27న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ. 1100 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. ఇప్పటికే ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం త్వరలో జపాన్‌లో కూడా సందడి చేయబోఉతంది. తాజా సమాచారం ప్రకారం జనవరి 3 2025న జపాన్‌లో గ్రాండ్‌గా విడుదల కానుంది. కల్కి 2898 ఏడీ రికార్డ్ బ్రేకింగ్ సక్సెస్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి జపాన్‌లో ఈ సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్‌ను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం కల్కి 2898 ఏడీ హిందీ వెర్షన్ నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుండగా.. అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రంలో లో బాలీవుడ్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. లెజెండరీ యాక్టర్లు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర కీలక పాత్రలు పోషించగా.. బెంగాలీ నటుడు శాశ్వత ఛటర్జీ విలన్‌గా నటించాడు.




# మహేశ్, రాజమౌళి ప్రాజెక్ట్‌లో బ్రిటిష్ భామ

దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. హాలీవుడ్ సినిమాను తలపించేలా ఈ సినిమా ఉండబోతుందని రాజమౌళి ఈ సినిమా గురించి ఇప్పటికే హింట్ ఇచ్చాడు. దీంతో మూవీ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. మరోవైపు ఈ సినిమాను రూ.1000 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. ఇప్పటికే సినిమా షూటింగ్ లోకేషన్స్ కోసం రాజమౌళి కెన్యా అంతా తిరిగి వచ్చాడు. అయితే తాజాగా మూవీలో హీరోయిన్‌కి సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో ఫిమేల్ లీడ్ రోల్‌లో హాలీవుడ్ హీరోయిన్ భారత సంతతికి చెందిన నవోమి స్కాట్‌ను తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై నవోమితో రాజమౌళి చర్చలు కూడా జరిపాడని వార్తలు వస్తున్నాయి. కాగా దీనిపై జక్కన్న నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు రాజమౌళి కొడుకు కార్తికేయ కూడా ఇప్పటికే నవోమి స్కాట్‌ను ఇన్‌స్టాలో ఫాలో అవుతుండడంతో ఈ రూమర్స్ నిజం అయ్యేలా కనిపిస్తున్నాయి, ఇక నవోమి స్కాట్ విషయానికి వస్తే.. ఇంగ్లాడులో పుట్టిన భారత సంతతికి చెందిన మహిళ. నవోమి అమ్మ ఉషా స్కాట్ గుజరాతీ నుంచి ఇంగ్లాండుకు వలస వెళ్లింది. సినిమాల విషయానికి వస్తే.. అల్లాద్దిన్, విజర్డ్స్, ఛార్లీస్ ఎంజెల్స్, స్మైల్ వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది నవోమి.






# 'పుష్ప 2' ట్రైలర్ డేట్ ఫిక్స్

ప్రపంచవ్యాప్తంగా పుష్ప గాడి రూల్ స్టార్ట్ అవ్వడానికి ఇంకా 24 రోజులు మాత్రమే అన్న విషయం తెలిసిందే. ఎప్పుడెప్పుడా అని అటు బన్నీ అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో ఈ సినిమా నుంచి వరుస అప్‌డేట్‌లను ఇస్తున్నారు మేకర్స్. ఇప్పటికే రష్మిక మందన్నా కొత్త పోస్టర్‌తో పాటు, శ్రీలీల పోస్టర్‌ను పంచుకున్న మేకర్స్ తాజాగా ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ సినిమా ట్రైలర్‌ను నవంబర్ 17(ఆదివారం)న సాయంత్రం 6.03 గంటలకు బిహార్ రాజధాని పాట్నాలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా పుష్ప నుంచి కొత్త పోస్టర్‌ను పంచుకుంది. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో తెరకెక్కుతున్న ఈ మూవీని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తుంది.

# భైరవంపై హైప్ పెంచేస్తున్న మంచు మనోజ్ ప్రీ లుక్

నారా రోహిత్ బెల్లంకొండ శ్రీనివాస్, మంచు మనోజ్ లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ భైరవం ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ నుంచి ఇప్పటికే బెల్లంకొండ శ్రీనివాస్ ఫస్ట్ లుక్ లాంచ్ చేసిన మేకర్స్, ఇటీవలే నారా రోహిత్ పోస్టర్ కూడా షేర్ చేశారని తెలిసిందే. థ్రిల్లింగ్ యాక్షన్ ప్యాక్‌డ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమాలో నారా రోహిత్ వరదగా కనిపించబోతున్నాడు. తాజాగా మంచు మనోజ్ ప్రీ లుక్ లాంచ్ చేశారు. రాకింగ్ స్టార్ మంచు మనోజు కడెం, రింగ్ వేసుకున్న చేతిలో చుట్ట పట్టుకోవడం చూడొచ్చు. ఈ లుక్ నెట్టింట క్యూరియాసిటీ పెంచేస్తుంది. రేపు ఉదయం 11:07 గంటలకు మనోజు లుక్ విడుదల చేయనున్నట్టు తెలియజేశారు మేకర్స్. ఇంటెన్సివ్‌గా సాగే పాత్రలు, కోసం సిద్ధంగా ఉండండి.. బ్లాస్టింగ్ అప్‌డేట్స్‌తో త్వరలో మీ ముందుకు రాబోతుందంటూ మేకర్స్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నారు. ఈ మూవీని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు.




Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,